


# పాత పంటల సంరక్షణే లక్ష్యం


## పర్యావరణ పరిరక్షణే ధ్యేయం..

- గ్రామీణ రైతులే.. దేశ విదేశాల్లో చిరుధాన్యాలపై అవగాహనా తరగతులు
- జీవ వైవిధ్యానికి డీడీఎస్ మహిళల కృషి

'వారంతా గ్రామీణ ప్రాంత మహిళ రైతులే.. చాలామంది నిరాక్షరాస్యులే. అయినప్పటికీ నేడు దేశవిదేశాల్లో వేలాదిమందికి చిరుధాన్యాల గురించి అవగాహన కల్పిస్తూ.. గ్రామీణ ప్రాంత శాస్త్రవేత్తలుగా పేరు తెచ్చుకున్నారు. జీవవైవిధ్యమే ధ్యేయంగా వారు చేస్తున్న కృషికి.. అంతర్జాతీయ గుర్తింపు లభించడం విశేషం. డీడీఎస్(డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ) సంస్థగా ఏర్పడి పాత పంటల సంరక్షణకు కృషి చేస్తున్నారు.' అలాంటి **గ్రామీణ శాస్త్రవేత్తలపై ప్రత్యేక కథనం..**

నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర రాజధానికి 100 కిలోమీటర్ల దురంలో ఉన్న జహీరాబాద్ మండలంలోని పస్తాపుర్ గ్రామంలోని పలువురు మహిళలు కలసి డీడీఎస్ పేర ఓ సంస్థను ఏర్పాటు చేసుకున్నారు. మహిళల ఆకాంక్షను పసిగట్టిన డీడీఎస్ డైరెక్టర్ పివి.సతీష్.. వారికి అన్ని విదాల సహకారాన్ని అందిస్తున్నారు. గత 20 ఏండ్ల నుంచి వివిధ రకాల ప్రచారాలు, జాతరలు, నిర్వహిస్తూ, విదేశీ, బహుళ జాతి సంస్థల బూటకపు ప్రచారాలను తిప్పికొడుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. నేడు దేశ విదేశాల్లో ప్రచారాలు నిర్వహించి.. జీవ వైవిధ్యం గురించి ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తూ.. తమకంటూ ప్రత్యేకతను తెచ్చుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరా సంఘం, కోహీర్, న్యాల్‌కల్, అందోల్ నియోజకవర్గంలోని రాయికోడ్ మండలంలో, కర్ణాటకలో కూడా సాగుకు అనుకూలంగా లేని భూములను సైతం సాగులోకి తీసుకువచ్చారు. వర్షాధార పంటలను నాటడం.. వాటి విత్తనాలను భద్ర పరుచుకోవడం, విత్తనాలు భద్రపరిచేందుకు ఏ విధమైనా కెమికల్స్‌ను వాడకుండా సాధారణమైన పద్దతిలో భద్రపరచడంలాంటి కార్యక్రమాలు చేస్తూ.. నేడు దేశ విదేశాల్లో పేరు-ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు.



### జీవ వైవిధ్యానికి.. సాముహిక జన్యు నిధి

పూర్వం మన పెద్దలు వాడుతూ వచ్చిన 80 రకాల విత్తనాలకు జీవం పోశారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ అధికారులు గుర్తుపట్టని విత్త నాలు కూడా డీడీఎస్ విత్తన బ్యాంకులో లభిస్తుండడం విశేషం. అందు కోసం 60 గ్రామాల్లోని మహిళలకు విత్తన శుద్ధి, భద్రత గురించి అవగా హన కల్పించారు. దానికి జన్యునిధి జీన్‌బ్యాంకుగా నామకరణం చేశారు.

### గ్రామీణ అడవులు..

పర్యావరణాన్ని కాపాడాలన్న లక్ష్యంతో సుమారు 30 గ్రామాల్లోని గ్రామ కంటం, పశువుల మేపేందుకు కేటాయించిన స్థలాలు సుమారు 1200ఎకరాల్లో వివిధ రకాల చెట్లను నాటారు. మండలంలోని అల్గోల్ గ్రామంలో గల పెద్ద అడవిలో పండ్ల తోటలు, వివిధ రకాల మందుల మొక్కలను సైతం నాటారు. కేంద్ర ప్రభుత్వం వారి ఈ కృషిని గుర్తించి సంఘం సభ్యులకు 'వృక్ష మిత్ర' అవార్డును సైతం అందజేసింది.

మిగతా 2లో

## రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి



సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజు

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. ప్రధాన మంత్రి మోడీ రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు ఇస్తామని,2022 వరకు రైతులను ధనవంతులను చేస్తామని చెప్పి సంవత్సరాలు గడుస్తున్నది.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నీటి మీద రాతల మిగిలిపోయినవి.ఏరు దాటిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లు కేంద్ర ప్రభుత్వం వైఖరి ఉన్నది. దేశానికి అన్నం పెడుతున్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ

దేశ వ్యాప్తంగా రైతు రుణాలు ప్రభుత్వం మాఫీ చేయడమే లేదు. కార్పొరేట్ కంపెనీలకు లక్ష కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం రైతు రుణాలు ఎందుకు మాఫీ చేయదు. ఎరువుల, విత్తనాలు ధరలు రెట్టింపు చేసిన ప్రభుత్వం మద్దతు ధరను పెంచి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కరోనాకాలంలో దేశ దేశ ప్రధాని కానీ అత్యధిక భాగాన్ని ఆదుకునే వ్యవసాయం అట్లాంటి వ్యవసాయ రంగాన్ని నెరవేరేం చేయడము తగదు

11లో..

## పాత పంటల సంరక్షణే లక్ష్యం....

### చిన్నారుల విజ్ఞాన కేంద్రం పచ్చసాలే..

నియోజకవర్గంలోని చిన్నపిల్లలకు విజ్ఞాన కేంద్రంగా పచ్చసాలే పేరా పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇందులో విద్యతో పాటు పురాతన వృత్తుల పట్ల కూడా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.

### లక్ష్యానికి చేరువెలా...

జీవ నదులు లేనందున జహీరాబాద్ ప్రాంతంలోని రైతులు మొత్తం వర్షాధారిత పంటల పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అతివృష్టి, అనా వృష్టి ఏడి వచ్చినా.. ఈ రైతులకు ఇబ్బందులు తప్పదు. అందువల్లే మహిళలు పాతతరం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించారు. అహార వైవిధ్యానికి అనుకూలమైన జొన్న, సామలు, సజ్జలు, కొర్రలు, అనుములు, మినుములు, పేసర, కంది, రాగులు వంటి చిరు ధాన్యలతోపాటు గొంగుర, పాలకుర, మేంతి, గ్రామీణ వంకాయ, టమాట లాంటి పంటలను పండిస్తున్నారు. ఇందుకు కావల్సిన సహకారం, సూచనలను డీడీఎస్ సంస్థ నుంచి తీసుకోవడం ప్రారంభించారు. డీడీఎస్ సంస్థ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులైన పస్తాపుర్ గ్రామానికి చెందిన తొలి గ్రామీణ రైతు కమిటీలను ఎర్పాటు చేయడం ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు దేశ విధేశాల్లో పర్యటించి జీవ వైవిధ్యం గురించి తెలియజేసే స్థాయికి మహిళలు ఎదిగారు. నేడు 5 మండలాల్లో సుమారు 5 వేల మందికి పైగా సభ్యత్వంతో పాటు అహర భద్రత పట్లా స్వాహలంబన సాధించారు.

### పర్యావరణ పరిరక్షణే లక్ష్యం..

జీవావరణానికి ఏ విధమైన హానీ జరుగకుండా పర్యవరణ పరిరక్షణే లక్ష్యంగా సేధ్యాన్ని చేయడం ప్రారంభించారు. రసాయన ఎరువులు, పురుగుల మందులు వీరి సేథ్యంలో కనిపించవు, పొలలో అధిక మొత్తంలో పంట దిగుబడి





సాధించేందకుగాను వర్మి కంపోస్ట్, పెంట ఎరువులను మాత్రామే వాడుతారు. చీడపీడల నివారణకు వేపాకుతో, పశువుల మూత్రంతో తయారు చేసిన కశాయనాలను వాడుతారు. ప్రతీ పొలంలో వివిధ రకాల పంటలను కలపి సాగు చేస్తారు. వర్షాధారిత పంటలు కాండంతో రైతులకు ఎక్కువ శ్రమిచాల్సిన అవసరం ఉండదు. కలుపులు తీసేందకు ముందస్తుగానే సాల్లు, క్రమ సంఖ్య రూపాన పంటలను సాగు చేసినందునా.. దంతే పట్టి కలుపులను కూడా తీస్తారు. వర్షా ఆధారిత పంటలు కనుక నాటిన రెండు మూడు నెలల్లో పంటలన్నీ చేతికి వస్తాయి. బహుళ జాతి సంస్థలు సరఫరా చేస్తున్న విత్తానాలను వాడకుండా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు నిల్వచేసుకున్న విత్తనాలను మాత్రమే వాడుతారు. పంటలు కోతకు వచ్చిన సమయంలో నాణ్యమైన కంకులను పరిశీలించి వాటి నుంచి వచ్చిన విత్తానాలను నిల్వ చేసి మళ్లీ వచ్చే సంవత్సరానికి నాటేందుకు వాడుతారు. దాంతో పూర్తిస్తాయిలో పర్యావరణాన్ని కాపాడే విధంగా కృషి చేస్తూ పౌష్టికమైన అహర పదార్థాలను తయారు చేస్తారు.

### సొంత విధానమే మార్కెటింగ్..

1996 నుంచి జీవావరణానికి భంగం కల్గించకుండా పౌష్టికమైన ఆహారంతో తయారు చేసిన విత్తనాలను.. ఏ విధమైన కల్తీ లేకుండా పకడ్బందిగా సొంత వాహనాల్లో మోబైల్ మార్కెటింగ్, దుకాణాల ద్వారా కూడా నిర్వహిస్తారు. వీటికి అనుగుణంగా గిడ్డంగులను కూడా నిర్మించుకున్నారు. సుమారు 55 గ్రామాలకు చెందిన 3 వేల పైచిలుకు మహిళలు అందులో భాగస్వామ్యులుగా ఉన్నారు. ఎవరైతే రైతులు పాత పద్దతుల్లో పంటలను సాగు చేస్తారో వారివద్ద నుంచి మహిళలు కొనుగోలు చేసి.. క్రయ విక్రయాలు జరుపుతారు. దేశవిదేశాల్లో కూడా వారి ఉత్పత్తులుకు, పట్టణ ప్రాతాలల్లో కూడా మంచి గిరాకి ఉంది.

### వారికివారే ప్రచారకులు..

జీవ వైవిధ్యాన్ని చాటుతూ ప్రత్యామ్నాయ పంటల ఉత్పత్తులను ప్రచారంకు కుడ వారికి వారే ప్రచారకులుగా నిలిచారు. అక్షర జ్ఞానం లేని గ్రామీణ మహిళలు తమ ఉన్నతిని చాటేవిధంగా వీడియోగ్రఫీ చేసి సీడీల రూపకంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం డీడీఎస్ రేడియో కేంద్రం నిర్వహణకు అనుమతి ఇవ్వడంతో సొంత ఎఫ్ఎం రేడియో కేంద్రంను కూడా ఏర్పాటు చేసుకుని.. చుట్ట పక్కల 25 కిలో మీటర్ల వరకు ఉచితంగా ప్రసారాలు చేస్తున్నారు. ఎవరికైనా సందేహాలు ఉంటే వారికి ఫోన్ద్వారా సంప్రదిస్తే వారి సందేహాలను నివృత్తి చేస్తారు.

### దేశ విదేశాల్లో వాణి..

డీడీఎస్ సంఘంలో సభ్యులుగా ఉన్నవారు వివిధ పంటలు నాటడం, వాటి ఉత్పత్తి, వాటిలో ఉండే పౌష్టికత్వం, రోగనిరోదక శక్తిలాంటి వాటి గురించి ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నారు. కేవలం కొంతమంది ప్రయోజనం చేకూర్చే విదంగా వస్తున్న బహుళ జాతి సంస్థలకు వ్యతిరేకంగా దేశ విదేశాల్లో పర్యటనలు చేసి మానవాళిని నాషనం చేసే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నారు.

### మా పంటలే మేం తింటాం : నర్సమ్మ



ఎలాంటి కలుషితం లేకుండా పండించిన విత్తనాల ద్వారా ఉత్పత్తి అయిన వాటినే మేము తింటాం. మా పంటలను తింటే ఏ విదమైన రోగాలు రావన్నారు. అర ఎకరాలో భూమిని బట్టి దిగుబడి వస్తుంది. అందులో రకరకాల పంటలు కూడా వేసుకోవచ్చు. దిగుబడి కుడా ఎకరాకు నాలుగు నుంచి ఐదు క్వింటాళ్లు వస్తుంది.

### విమానాల్లో వెళ్లినం : లక్ష్మమ్మ



విమానాలలో దేశవిదేశాలకు వేల్లి తమ వాణి వినిపించడం జరిగిందని సభ్యురాలు లక్ష్మమ్మ అన్నారు. కోపేన్హాగన్, లండన్, కేనడా, పాకిస్తాన్, బంగ్లాదేష్లలో జరిగే జీవవైవిధ్యాసదస్సులలో పాల్గోని తమ వాణి వినిపించడం జరిగిందన్నారు. బిటి రకాలు వద్దని అనేక ఉధ్యామాలు చేశామన్నారు.

### ప్రభుత్వలు సహకరిస్తే ఇంకా చేస్తాం

**- డీడీఎస్ జాయింట్ డైరెక్టర్ గిరిధర్**



ప్రభుత్వంలు సహకరిస్తే.. ఇంకా అనేక రకాలైన సూతన కార్యక్రమాలు చేపడుతాం. కార్పొరేట్ విత్తనాల ద్వారా పండించిన పంటలకు పంట నష్టం కాకుండా గ్రామీణ రైతులు పండిస్తున్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి. గ్రామీణ విత్తన బ్యాంకులకు ఆదరణ కల్పించాలి. చిన్నా, సన్నాకార రైతులకు రుణాలు, సబ్సిడీలు వర్తించే విధంగా చర్యలు చేపట్టాలి. గ్రామీణ పంటలైన జొన్నాలు, రాగులు, సామలకు పౌరసరఫరాల ద్వారా పంపిణీ చేయాలి.

---

# మద్దతు ధరలు అశాస్త్రీయం

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



మన దేశంలో మద్దతు ధరలు 1966-67 ప్రాంతంలో ప్రవేశపెట్టాయి. వ్యవసాయోత్పత్తి మార్కెట్ ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతూ, పంట కోతల సమయంలో ఒకేసారి పడిపోతూ చిన్న సన్నకారు రైతులకు, మార్కెట్ ధరల సరళి వల్ల, భారీగా ఆదాయాల్ని కోల్పోతున్న నేపథ్యంలో కనీస ఉత్పత్తి ఖర్చులు రాబట్టుకునేందుకు వీలుగా కనీస మద్దతు ధరలు భారత వ్యవసాయంలో ప్రవేశపెట్టారు. ఇవి హరిత విప్లవ కాలంలో ఒకమేర ధరల స్థిరత్వాన్ని సాధించి చిన్న, సన్నకారు రైతులకు అవసరమైన రక్షణను కల్పిస్తూ వ్యవసాయోత్పత్తిని సుస్థిరంగా పెరగటానికి దోహదపడ్డాయి. ఆ కాలంలో వ్యవసాయ ఉత్పత్తి ప్రధానంగా కుటుంబ అవసరాలను తీర్చడానికి ప్రాధాన్యం ఇచ్చి, మిగిలిన సరుకు మార్కెట్‌కు అమ్మడంతో దేశప్రజలకు కావాల్సిన ఆహార ధాన్యాలు అందుబాటులోకి రావడమే కాకుండా మిగులు ఉత్పత్తితో బఫర్ నిల్వలతో పరిమితంగా ఎగుమతి చెయ్యడానికి సాధ్యమైంది.

1990 దశకం ప్రారంభం నుండి నూతన సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టిన తర్వాత, వ్యవసాయ ఉత్పత్తి విధానం కుటుంబ అవసరాలను తీర్చేందుకు కాక అంతర్జాతీయ, జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మార్చబడింది. వ్యవసాయోత్పత్తి పూర్తిగా పెట్టుబడిదారీ ఉత్పత్తి వ్యవస్థలోకి మారిపోయింది. మార్కెట్ పై కార్పొరేట్ల పట్టు బిగిసి వ్యవసాయ ఉత్పత్తుల ధరలు అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మారే పరిస్థితి ఏర్పడిరది. ఉత్పత్తుల ధరలు అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా మారాల్సిన స్థితి ఏర్పడింది. ఇదే సమయంలో ప్రపంచ వాణిజ్య నిబంధనలకు అనువుగా వ్యవసాయ రంగానికి ఇచ్చే ఆర్థిక మద్దతును తగ్గించాలన్న ఒత్తిళ్ల కేంద్రప్రభుత్వంపై ఎక్కువైనాయి. అయితే వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు స్థానిక పరిస్థితులకు, ప్రభుత్వ విధానాలకు లోబడి ఉంటున్నాయి. ఈ విషవలయంలో చిక్కుకున్న భారత రైతులు ఉత్పత్తి ఖర్చుల్ని రాబట్టుకొని, కుటుంబ జీవనం సాగించలేక, తీర్చలేని రుణ భారాలతో తీవ్ర దుస్థితిని, చివరికి ఆత్మహత్యలను ఎదుర్కోవాల్సి వచ్చింది.ఈ సంక్షోభ పరిస్థితుల నుండి రైతుల్ని గట్టెక్కించడం కోసమే స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను రాబట్టుకొని, కుటుంబ జీవితాన్ని కనీస స్థాయిలో స్కైనా సాఫీగా కొనసాగడానికి సమగ్ర ఉత్పత్తి ఖర్చు సి2 ఆధారంగా మద్దతు ధరలను నిర్ణయించి, అవి రైతులకు అందే ఏర్పాట్లు చేయాలని సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో రైతుల ఆదాయంలో పెరుగుతున్న తీవ్ర ఆదాయ హెచ్చుతగ్గుల నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల నిర్ణయం, వాటి అమలు గతం కన్నా మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలనే అప్రకటిత లక్ష్యంతో విధాన రూపకల్పన చేస్తున్న మోడీ ప్రభుత్వం తన వాగ్దానానికి భిన్నంగా సమగ్ర ఉత్పత్తి ఖర్చు(సి2) ఆధారంగా మద్దతు ధరలను నిర్ణయించడం లేదు. పైగా, సమగ్ర ఉత్పత్తి ఖర్చులో భూమి కౌలు విలువ, సొంత పెట్టుబడిపై వడ్డీ, మౌళిక సౌకర్యాల అరుగుదల ఖర్చులను పరిగణలోకి తీసుకోకుండా ఉత్పత్తి ఖర్చును లెక్కించి తాను స్వామినాథన్ కమీషన్‌ను అమలు చేస్తున్నట్లు ప్రచారం చేస్తుంది. దీనికి అంగీకరించని రైతులు దీర్ఘకాలం పోరాటం తర్వాత సమగ్ర ఉత్పత్తి ఖర్చు(సి2) ఆధారంగా మద్దతు ధరల నిర్ణయాన్ని ఒప్పుకుంటామని, నిర్ణయించిన ధరలకు హక్కును కల్పిస్తామని వాగ్దానం చేసినప్పటికి వాటి అమలును పట్టించుకోవడం లేదు. పైగా, మద్దతు ధరలను సమగ్ర ఉత్పత్తి ఖర్చు సి2 ఆధారంగా నిర్ణయించే హక్కును కల్పించాలంటే ఆర్థిక వ్యవస్థపై ఎనలేని భారం పడుతుందని, అసలు రైతులు ఇలాంటి కోర్కెను కోరడంలో సమంజసం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తన తాబేదార్ల ఆర్థికవేత్తల ద్వారా ప్రశ్నలేపి చర్చలను ప్రోత్సహిస్తుంది ప్రభుత్వం. నిర్ణయించిన మద్దతు ధరలను కూడా అమలు చెయ్యడానికి పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో ఇవి ఎక్కువ భాగం కాగితాలకే పరిమితమౌతున్నాయి.

కొనసాగుతున్న రైతుల ఆందోళనల నేపథ్యంలో, దేశ ప్రజల అవసరాలను తీర్చడానికి భారీ ఎత్తున పప్పుధాన్యాలను, వంటనూనెలను దిగుమతులు చేసుకుంటున్న నేపథ్యంలో వీటికి కూడా మద్దతు ధరలను అమలు చేస్తామని ప్రకటనల్కైతే ప్రభుత్వం చేస్తుంది. ఆచరణలోనే వీటి ప్రభావాల్ని చూడాలి.

ఈ సందర్భంలో, వ్యవసాయ ఉత్పత్తుల ధరల సరళిని గమనిస్తే ప్రభుత్వ ప్రచారంలోని అవాస్తవాలు బయటపడతాయి. మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తుల ధరల సరళిని గమనిస్తే పంటకోత సమయంలో మాత్రమే వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ఒకేసారి పడిపోయి చిన్న, సన్నకారు రైతుల ఆదాయాలను దెబ్బతీస్తున్నాయి. వీరికి పంటకోయగానే మంచి ధర వచ్చేంత వరకు ఆపుకునే శక్తి లేదు. వీరంతా రుణ ఆధారిత సాగును చేస్తున్నారు. వ్యవస్థాగత రుణాలు వీరికి సరిగ్గా అందడం లేదు.

---

# వ్యాధుల నివారణకు వంటింటి చిట్కాలు

వర్షాకాలం, శీతాకాలాల్లో సాధారణంగా అందరికి జలుబు, దగ్గు, అజీర్ణం వంటి ఇబ్బందులు ఎదురవుతూ ఉంటాయి. ప్రత్యేకమైన వైద్యచికిత్స అవసరం లేకుండానే మన వంటింట్లో దొరికే కొన్ని పదార్థాలతో వీటిని అద్భుతంగా తగ్గించుకోవచ్చు. ఇవన్నీ తరతరాలుగా మన ఇళ్లలో మన పూర్వీకులు అనుసరిస్తూ వచ్చినవే.

1) రెండు నిమ్మకాయల రసాన్ని, రెండున్నర కప్పుల మరిగించిన నీటికి కలిపి, తేనెతో కలిపి ప్రతిరోజూ పడుకునేముందు తాగాలి.

2) అంగుళమున్నర సైజులో ఆల్లం ముక్కను కోసి కప్పు నీటిలోవేసి బాగా మరిగించి ,వడకట్టి ,అరచెంచా పంచదార కలిపి కొద్దిగా వేడిగా ఉండగానే తీసుకోవాలి.

3) 1 స్పూన్ వాముని పొడిచేసి , బట్టలో కట్టి ముక్కు దగ్గర పెట్టుకుని వాసన చూస్తే ముక్కు దిబ్బడ వదిలిపోతుంది. చిన్నపిల్లలు పడుకున్నపుడు వారి దిండు దగ్గర వాసన తగిలేలా ఈ వాము మూటను పెడితే తెల్లారే సరికి వారి ముక్కుదిబ్బడ వదిలిపోతుంది .

4) జలుబు భారం ఎక్కువగా ఉంటే 1 స్పూన్ మిరియం పొడిని 1 కప్పు పాలలో వేసి బాగా మరిగించి , చల్లార్చి చిటికెడు పసుపును కలిపి వరుసగా 3 రోజులపాటు ప్రతిరోజూ ఒకసారి తీసుకోవాలి.

5) ఆరు మిరియాలు గింజలు మెత్తగా నూరి ,1 గ్లాసు వెచ్చని నీటికి కలిపి,కొద్దిగా తీపి పదార్థం కలిపి ప్రతి రోజూ రాత్రిపూట కొద్దిరోజులపాటు తీసుకోవాలి.జలుబు భారం వదులుతుంది.

6) 1 స్పూన్ జిలుకరని , 1 గ్లాస్ మరుగుతున్న నీటిలో వేసి మరిగించి , వడకట్టి , కలియపెట్టి చల్లార్చాలి. దీనిని రోజుకి ఒకటి , రెండుసార్లు తీసుకోవాలి. జలుబుకు తోడు గొంతునొప్పి కూడా తోడైతే నీటిలో శొంఠి వేసి మరిగించాలి.

7) జలుబుకు తోడు దగ్గు కళ్ళె కూడా తోడైతే 10 తులసి ఆకుల్ని 1 కప్పు నీటిలో వేయాలి. రెండు వెల్లుల్లి రేకలను, అరంగుళం ఆల్లం ముక్కను , 5 మిరియాలు నూరగా వచ్చిన పొడిని ఈ నీటికి కలిపి ఆ నీరు పావుకప్పు అయ్యే వరకు మరిగించి తెర్లనివ్వాలి. తర్వాత వడకట్టి చల్లార్చి 1 స్పూన్ తేనె కలిపి ప్రతి రోజూ ఉదయం తాగితే మంచి ఉపశమనం కలుగుతుంది .

8) జీర్ణకోశంలో ఇబ్బంది ఏర్పడినపుడు 15 - 20 తులసి ఆకుల నుంచి తీసిన పసరును , చిటికెడు సైంధవ లవణం తో కలిపి తీసుకుంటే ఇబ్బంది తొలగిపోతుంది.

9) అజీర్ణం కలిగినప్పుడు 5,6 దాల్చినచెక్కముక్కలను, కాస్త మిరియాలపొడుని 1 గ్లాస్ నీటిలో వేసి బాగా మరిగించి కషాయం తయారుచేయాలి. దీనికి కాస్త తేనె కలిపి భోజనం చేసాక అరగంటాగి తీసుకుంటే కడుపుబ్బరం తగ్గి అజీర్ణం తొలగిపోతుంది

















# మొక్కలు నాటాలి, ప్రకృతిని కాపాడాలి

ఫ్యారాడైజ్ నర్సరీ మేనేజర్ అసిఫ్



రోజు రోజు పెరుగుతున్న కాలుష్యం వలన ప్రజలు అనేక రోగాలకు గురవుతున్నారు. స్వచ్ఛమైన ఆక్సీజన్ దొరికే పరిస్థితి లేకుండా పోతుంది. ఈనాడు నాటే మొక్కలు రేపటి భవిషత్తుకు ఊపిరి పోస్తాయి. ప్యారాడైజ్ నర్సరీ అనేక రకాలైన పండ్లు, మ్యాంగో, సపోటా, దానిమ్మ, జామ, మొదలగున పండ్ల మొక్కలు, పువ్వులు, ప్లాంటేషన్ చెట్లు, ఓర్నమెంటల్ ప్లాంట్స్ మొదలగు నవి అతి తక్కువ ధరలకు విక్రయిస్తున్నామని ఫ్యారాడైజ్ నర్సరీ మేనేజర్ అసిఫ్ తెలిపారు. ముంబయి హైవే రోడ్‌కు అనుకోని విశాలమైన ప్రదేశంలో నర్సరీ ఉందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన పండ్లు, పువ్వులు తదితర మొక్కలు తమ వద్ద విక్రయానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతంగ వ్యతిరేక విధానాలు విడనాడాలి

రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి సత్తిరెడ్డి



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో తీసుకోని వచ్చిన మూడు నల్ల చట్టాలను పోరాడి తిప్పికొట్టిన చట్టాలను మళ్ళీ తీసుకోని రావడానికి ప్రయత్నం చేస్తుంది. స్వామి నాథన్ కమిషన్ సూచనలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది. గిట్టుబాటు ధర కల్పించడం, రైతు పండించి ఎగుమతి చేసే వాటి పైన సుంకం విధించడం, దిగుమతి పైన సుంకము తగ్గించడం లాంటి చర్యలు చేపడుతుంది. రైతు ఆత్మ హత్యలు చేసుకున్నా పట్టించుకోవడం లేదు. రైతులకు అందించే ఎరువులు, యూరియా ధరలు విపరీతంగా పెంచుతుంది. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు సహాయం చేస్తామని హామీ ఇచ్చి ఇంకా అమలు చేయకుండా సమావేశాల పేరు మీద కాలయాపన చేస్తుంది. రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి. రైతు బంధు విషయంలొ ప్రభుత్వం దాగుడు మూతలు ఆడుతుంది. రైతు పండించే వరికి బోనస్ రూ.500లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం సన్న వరికి మాత్రమే చెల్లిస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే. రైతంగం ఎదురుకుంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. గిట్టుబాటు ధరలు అన్ని రకాల పంటలకు అందించాలి. రైతు వ్యతిరేక విధానాలు విధానడాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు.












# వ్యవసాయానికి సబ్సిడీపై యంత్రాల సరఫరా పునరుద్ధరించాలి

- కూలీల కొరతతో ఇతర రాష్ట్ర కూలీలపై ఆధారం

నవ తెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం రాయితీ యంత్రాల పథకాన్ని అమలు చేయడం లేదు. దీంతో రైతన్నలకు యంత్ర పరికరాలు కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేక, అనుకున్న సమయంలో కూలీలు దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణపై ప్రభుత్వం అంటి ముట్టనట్లు వ్యవహరించి, సబ్సిడీపై యంత్రాల పంపిణీని నిలిపివేసింది. దీంతో పథకాన్ని మళ్లీ పునరుద్ధరించాలని రైతులు డిమాండ్ చేసిన ఆ ప్రభుత్వం మాత్రం సబ్సిడీ పరికరాలు, యంత్రాలు ఇవ్వ లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కోసం సబ్సిడీపై యంత్రాలను అందించాలని రైతులు కోరుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం నార్మల్ స్టేట్ ప్లాన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ కషి వికాస్ యోజన ద్వారా రాయితీపై రైతులకు వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలు అందించేవారు. 2017-2018 సంవత్సరం వరకు యంత్ర లక్ష్మీ పేరుతో పథకం సజావుగా సాగినా.. ఆ తరువాత నిలిచిపోయిన విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్వహించిన ఈ పథకంలో స్టేట్ గవర్నమెంట్ మార్పులు తీసుకొచ్చింది. దీంతో ట్రాక్టర్లతోపాటు వరినాట్లు, నాగళ్ళు, రోటోవేటర్, కల్టివేటర్లు, స్ప్రేయర్లు, తైవాన్, టార్పాలిన్లు వంటివి అందించేవారు. 50 నుంచి 90 శాతం రాయితీ ఉండడంతో రైతులకు ఉపయోగకరంగా ఉండేవి. అయితే ఇప్పుడు ఈ పథకం నిలిచిపోవడంతో రైతన్నలకు సాగు భారంగా మారింది.

### కూలీల కొరతతో ఇతర రాష్ట్ర కూలీలపై ఆధారం..

జిల్లా వ్యవసాయ పనులకు కూలీల కొరత తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితులను అధిగమించడానికి, ధరల భారం తగ్గించడానికి వ్యవసాయ యాంత్రీకరణ ఉపయోగపడుతుందని, సబ్సిడీపై గతంలో ఇచ్చిన విధంగా వ్యవసాయ యంత్రాలు ఇవ్వాలని రైతన్నలు వేడుకుంటున్నారు. ప్రస్తుతం వరి నాట్ల కోసం బీహార్ కూలీలపై ఆధారపడి, వారితో గుత్తాగా మాట్లాడుకుని నాట్లు వేయించుకుంటున్నారు. కూలీలు దొరకకుంటే రైతులు నాట్ల కోసం ఆగాల్సి వస్తుంది. జిల్లాలో ఈ వానాకాలం సీజన్ లో ఐదు లక్షల ఎకరాలు పైగా వివిధ పంటలను జిల్లాలలో రైతులు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. జిల్లాలో ప్రధానంగా వరి 3 లక్షల ఎకరాల్లో, పత్తి 1.80 లక్షల ఎకరాల వరకు ప్రధానంగా సాగు చేస్తున్నారు. దుక్కి దున్నడం నుంచి మొదలుకొని వరినాట్లు, కోతల వరకు కూలీల కొరతతో రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు. వరినాట్లు, పంట నూర్పిడి, పత్తి తియ్యడం, మిర్చి తెంపడం వంటి పనులకు పొరుగు రాష్ట్రాల నుంచి కూలీలను తెప్పించుకుంటున్నారు. దీంతో రైతులపై ఎంతో భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీపై యంత్రాలు ఇస్తే భారం తగ్గుతుందని భావిస్తున్నారు రైతులు. మరోవైపు చిన్న, సన్నకారు రైతులు అప్పులు చేసి యంత్రాలను సమకూర్చుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. ప్రభుత్వం సబ్సిడీపై యంత్రాలను ఇస్తే రైతులందరికీ ఎంతో మేలు జరుగుతుంది.

### ప్రభుత్వం ఆలోచనలో ఉంది...

**మహేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి.**



సబ్సిడీపై రైతులకు ప్రభుత్వం యంత్రాలను అందించడానికి ఆలోచన చేస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడు ప్రవేశపెడితే వాటిని అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. రైతుల ఆలోచనలను పై అధికారులకు కూడా వివరిస్తాం.

# భారమైన అల్లం సాగు

- రోజురోజుకూ పెరుగుతున్న పెట్టుబడి
- కుదేలవుతున్న సామాన్య రైతన్న

నవతెలంగాణ-జహీరాబాద్

సుగంధ ద్రవ్యాల్లో భాగమైన అల్లానికి మన వంటకాల్లో చాలా ప్రాధాన్యత ఉన్నది. అల్లం లేకుండా కూరలు చేయడానికి ఇష్టపడరు అనడంలో అతిశయోక్తి లేదు. అలాంటి అల్లం సాగులో మాత్రం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజురోజుకూ అల్లం సాగు పెట్టుబడి పెరుగుతుండడం అన్నదాతపై గుదిబండలా మారుతున్నది. ఇక్కడ విత్తన నిలువ గిడ్డంగులు లేక పోవడమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. నేడు క్వింటా విత్తనాలకు రూ.15 నుంచి 20 వేల వరకు వెచ్చించాల్సి రావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు దాదాపు రూ.3లక్షల వరకు పేట్టుబడి అవసరం అవుతుండటంతో చిన్నా, సన్నా కారు రైతులు అల్లం సాగు అంటే అమడ దూరంలో ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది. అయితే ఇటీవలే అల్లం ధర అమాంతంగా పెరిగి.. లాభాలు వస్తుండటంతో పెట్టుబడి ఎంతైనా.. సాగు చేయడానికి బడా రైతులు వెనుకాడడం లేదు. జహీరాబాద్ ప్రాంతం కూడా అల్లం సాగుకు అనుకులంగా ఉండటంతో ఇక్కడి భూస్వాములు అల్లం సాగు వైపు ఆసక్తి చూపుతున్నారు. అందువల్లే జిల్లా వ్యాప్తంగా అల్లం సాగు విస్తారణ తగ్గినా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో మాత్రం యేటికేడు పెరుగుతూనే ఉన్నది.

### అల్లంపై అపనమ్మకం..

ఎకరా అల్లం సాగుకు రూ.2 లక్షల నుంచి రూ. 3 లక్షల మేర పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. దాంతో సాధారణ రైతు ఈ పంట సాగుకు విముఖత చూపడం లేదు. భారీ పెట్టుబడులు పెట్టి పంటను సాగు చేసుకున్నా.. కనీసం పెట్టుబడైనా తిరిగి వస్తుందనే నమ్మకం లేక పోవడంతో చాలామంది అల్లం సాగుకు దురమయ్యారు. గతంలో ఎకరాకు లక్ష రూపాయలకు పైగా నష్టాపోయిన సందర్భాలూ ఉన్నాయని పలువురు రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం అల్లం విత్తనం క్వింటాలుకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు పలుకుతుంది. ఎకరాకు 8 క్వింటాళ్ల మేర విత్తనాన్ని వేయాలకున్నా కనీసం రూ.1.50 లక్షల విత్తనం పడుతుంది. పశువుల పేడ కోసం మరో రూ.50 వేలు వెచ్చించాలి. రసాయనాలు, క్రిమిసంహారక మందులకు గాను రూ.2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టాలి. ఇంత పెట్టుబడి పెట్టినా.. వాతావరణం అనుకూలిస్తే ఎకరాకు 80 నుంచి 100 క్వింటాళ్ల మేర దిగుబడి వస్తుంది. తెగులు లాంటివి సోకితే పంట పూర్తిగా చేతికి అందకుండా పోయే పరిస్థితి కూడా లేకపోలేదు.దాంతో చిన్న, సన్నకారు రైతులు ఈ పంట సాగుకు ఆసక్తి చూడం లేదు. బడా రైతులు మాత్రం అల్లాం సాగుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో క్వింటాలుకు రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు పలుకుతుంది. పంట దిగిబడులు ఆశాజనకంగా ఉంటే పెట్టుబడులు పోను మిగులు బాగానే ఉంటుందని కొందరు రైతులు చెబుతున్నారు.

### జహీరాబాద్ రైతుల ఆసక్తి..

జహీరాబాద్ ప్రాంతంలో అల్లం పంట సాగు పట్ల రైతులు ఆసక్తి చుపుతున్నారు. దాంతో ఇక్కడ ప్రతీయేడు సాగు విస్తీరణం పెరుగుతూ వస్తున్నది. ఇక్కడి నేలలు అల్లం పంట సాగుకు అనుకూలంగా ఉండడంతో రైతులు సాగుచేయడానికి ముందుకొస్తున్నారు. జహీరాబాద్ నియోజక వర్గంలో దశాబ్ది క్రితం 1200 ఎకరాల్లో అల్లం పంట సాగులో ఉండేది. కానీ ప్రస్తుతం ఆ సాగు 10 వేల ఎకరాలకు పెరిగింది. అప్పట్లో కోహీర్ మండలంలోని పిచారగడి, మాచిరెడ్డిపల్లె, రజినేల్లి గ్రామాల్లో మాత్రమే అల్లం పంటను సాగు చేసేవారు. రానురాను అదే మండలంలోనే బిలాల్‌పుర్, నాగిరెడ్డిపల్లి, మదిరి గ్రామాల రైతులు కూడా అల్లం సాగు వైపు మొగ్గుచూపారు. ఆయా గ్రామాల్లో అల్లంసాగుకు అనువైన ఎర్రనేలలు ఉండటంతో కొందరు రైతులు పంట సాగు పట్లా ప్రత్యేక శ్రద్ధ చుపేవారు. అయినప్పటికీ అర ఎకరం, ఎకరం విస్తీర్ణంలో మాత్రమే సాగు చేసేవారు. కానీ రానురాను నియోజకవర్గం మొత్తం ఈ పంట సాగు విస్తరించింది. జహీరాబాద్, కోహీర్, న్యాల్‌కల్, ఝరాసంగం, మండలాల్లోని అనేక గ్రామాల్లో నేడు అల్లంపంట సాగులోకి వచ్చింది. నల్ల రేగడి నేలల్లో కూడా బేడ్ విధానం ద్వారా పంటను సాగు చేస్తున్నారు. దాంతో మంచి ఫలితాలు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు.



### గతేడాది అధిక వర్షాలతో నష్టం..

గతేడాది అధిక వర్షాలతో అల్లం పంట దెబ్బతిన్నది. సుమారు 5 వేల ఎకరాల్లో అల్లం పంట దెబ్బతిన్నట్టు అధికారులు గుర్తించారు. దిగుబడి కూడా అంతంతమాత్రంగా రావడంతో.. అల్లం పంటను సాగు చేసిన రైతులకు నిరాశే మిగిలింది. ఎడతెరిపి లేకుండా అధిక వర్షాలు కురవడంతో.. పెట్టుబడులు కూడా రాని దుస్థితితో రైతులు తీవ్రంగా నష్ట పోయారు. ఈ యేడు వాతావరణం అనుకూలిస్తే నష్టాలనుంచి గట్టెక్కు తామనే ఆశతో అల్లం పంట సాగుకు రైతులు అసక్తి చుపుతున్నారు.



### బేడ్ విదానంతో అధిక దిగుబడులు

10 సంవత్సరాల నుండ్డి రైతులు బేడ్ విదానంతో అల్లం పటను సాగు చేస్తున్నారు. దీంతో దిగుబడి ఎక్కువగా వస్తుందని అశాజనకంగా ఉన్నారు. అందువల్లే ఇక్కడ రైతులు ముడునుండ్డి అయిదు అడుగులు వేడల్పుగల బోదేలను నిర్మంచి అల్లం పంటను నాటేందుకు అసక్తి చుపుతున్నారు. ఇప్పటికే 90 శాంత మంది రైతులు బేడ్ విదానంతోనే సాగు చేస్తున్నారు. పాత పద్ద అయిన మడుల నిర్మణంతో సాగు చేస్తే ఎక్కారకు 60 నుండ్డి 70 క్వింటాల్లు వరకు దిగుడబి వస్తుందని, బేడ్ విదానం వల్లా అయితే 80 నుండ్డి 120 క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తున్నట్టు రైతులు వివరిస్తున్నారు. బేడ్ విదానంలో డ్రిప్ ద్వారా అల్లం పంటను సాగు చేయడంతో అధిక ప్రయోజనాలను చేకురుతుందని రైతులు తేల్పుచున్నారు. డ్రిప్ సదుపాయం పంటల సాగు విస్తారణం పేంచేందకు కారణమైంది.

### విత్తంనం కేరళ నుంచే...

అల్లం సాగు చేయాలనుకునే రైతులు విత్తనాన్ని మాత్రం ఎక్కువగా కేరళ రాష్ట్రం నుంచే తీసుకురావాలి. కేరళ విత్తనాలు మంచి దిగుబడిని ఇస్తున్నాయని.. 70శాతం మందిరైతులు కేరళ నుంచే విత్తనాలనే తీసుకువస్తున్నారు. ఒక్కో రైతు 5 నుంచి 10 ఎకరాల వరకు అల్లంసాగు చేస్తున్నారు. 30 శాతం మంది రైతులు మాత్రమే అర్థిక స్థోమతలేని కారణంగా కర్ణాటక రాష్ట్రంలోని హుమ్నబాద్ నుంచి దేశీయ రకం విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. ఈయేడు పంటసాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు కొందరు రైతులు చెబుతున్నారు. వర్షాలు సమృద్ధిగా కురియడంతో బావుల్లో నీరు పుష్కలంగా ఉండటమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు.

గతేడాది జహీరాబాద్ మండలంలో 2200 ఎకరాల్లో అల్లం సాగు చేయగా, కోహీర్ మండలంలో 2100, న్యాల్‌కల్ మండలంలో 600, ఝరాసంఘం మండలంలో 400 ఎకరాలలో సాగు చేశారు.

### వాతవరణ మార్పులతో నష్టాలు

**: ఏడీఏ బిక్షపతి**



వాతవరణంలో మార్పుల కారణంగా అల్లం సాగు రైతులకు నష్టం వాటిల్లుతుంది. ఈయేడు సాగు ఎలా ఉంటుందో చూడాలి.

# ఆయిల్ ఫామ్ సాగులో నంగునూరుకు ప్రథమ స్థానం

నవతెలంగాణ-నంగునూరు



ఆయిల్ ఫామ్ సాగులో నంగునూరు మండలం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో 8,500 ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ సాగు చేయబడుతుంది. కాగా నంగునూరు మండలంలో 1400 ఎకరాల ఆయిల్ ఫాం సాగు చేయబడి జిల్లాలో మొదటి స్థానంలో ఉంది. గత ఆర్థిక సంవత్సరం సాగు చేయబడిన మొక్కలలో పూత దశ ప్రారంభమైంది. ఈ పూత దశ మొక్క నాటిన 12 నుంచి 14 నెలలో ప్రారంభమవుతుంది. ప్రారంభమైన పూతలను 30 నెలల వరకు తీసివేయాలి. ఈ ప్రక్రియను అబ్యులేషన్..అంటారని ఆయిల్ పామ్ కో-ఆర్డినేటర్ శ్రీదర్ రెడ్డి తెలిపారు. అబ్యులేషన్ చేయడం వల్ల మొక్క మాను బాగా పెరిగి దిగుబడి అధికంగా ఉండడానికి ఆస్కారం వుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 15,000 ఎకరాల్లో సాగు చేయుటకు ప్రణాళిక చేయబడగా ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ఆయిల్ సాగును పెంచడం కోసం మాజీ మంత్రి హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులు, రైతులతో మాట్లాడుతూ సాగు కోసం ప్రోత్సాహిస్తున్నారు. కాగా మండలపరిధిలోని నర్మెట గ్రామ శివారులో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభం అవుతున్నాయి. ఆయిల్ పామ్ లో కోతులు ,పందుల బెడద లేక పోవడంతో పాటు లాభాలు ఎక్కువగానే ఉంటాయని సంబంధిత అధికారులు తెలియజేయడంతో పాటు పరిశ్రమ సమీపంలో నిర్మాణం అవుతుండడంతో ఇక్కడి ప్రాంత రైతులు సాగుకోసం ఆసక్తి చూపుతున్నారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థను, మొక్కలు ఇవ్వడంతో రైతులకు సాగు ఖర్చు తక్కువగానే వస్తుంది. అయితే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

### కాన్ఫరెన్స్ కాల్ ద్వారా ముందుకు వచ్చిన పెద్ద రైతు వల్లపురెడ్డి వంశీధర్ రెడ్డి


మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల శ్రేయస్సు కొరకు రైతులు ఆర్థికంగా ఎదగడానికి ఫామాయిల్ తోటల పెంపకానికి ప్రభుత్వం తరుపున రాయితీలను అందిస్తూ రైతులకు చేయూతనందిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో సిద్దిపేట జిల్లా రైతుల కోసం ఫామాయిల్ శుద్ధి కర్మాగారం నంగునూరు మండలంలో ఏర్పాటు చేస్తూ రైతుల అభ్యున్నతి కొరకు పాటుపడుతూ అధికారులతో ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహిస్తూ రైతులకు లాభదాయకం జరిగే ఫామాయిల్ తోటల పెంపకానికి ప్రతి సారి కాన్ఫరెన్స్ కాల్ ద్వారా సలహాలు,సూచనలతో రైతులను ప్రోత్సాహిస్తున్నారు,వారి ప్రోద్బలంతో నంగునూరు మండలంలో రైతులు ఫామాయిల్ తోటల పెంపకం చేపట్టడం జరుగుతుందన్నారు.పామాయిల్ తోటల పెంపకంలో భాగంగా నంగునూరు గ్రామంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం వైస్ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి హాజరై గ్రామానికి చెందిన వల్లపురెడ్డి వంశీధర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఫామాయిల్ మొక్కలు నాటారు.

### ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

తక్కువ పెట్టుబడితో ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని రైతు బంధు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి తెలిపారు.

### ఫ్యాక్టరి కోసం రూ.300 కోట్లు మంజూరు

**మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి**



నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కోసం రూ.300 కోట్లు మంజూరయ్యాయి. రూ..171 కోట్ల పనులకు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయి. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరై ఫ్యాక్టరీ కోసం శంకుస్థాపనను కూడా చేశారు.

### ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలి

**జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి సువర్ణ**



సిద్దిపేట జిల్లాలో నంగునూరు మండలం ఆయిల్ ఫామ్ సాగులో ముందంజలో ఉన్నామని అదే స్ఫూర్తితో ఈ ఖరీఫ్ లో మరింత ఎక్కువగా సాగు చేయాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి సువర్ణ అన్నారు. నంగునూరు మండలంలో ఇద్దరు రైతుల ఆయిల్ ఫామ్ క్షేత్రంలో పంటలు కోసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట కు తరలించారు.వెంటనే వారివారి అకౌంట్ లో డబ్బులు క్రెడిట్ అయ్యాయి.

# సిద్దిపేట జిల్లాలో పాల రైతుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి



జిల్లాలో ఉన్న విజయ డైరీ పాల కేంద్రాలలో పాలు విక్రయిస్తున్న రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు పాల ధరలు ఇన్సెంటివ్ గత ప్రభుత్వం నాలుగు రూపాయలు ఇస్తామని హామీలకే పరిమితమైన పరిస్థితి ఏర్పడింది. గత మూడు నెలల నుంచి పాల రైతులకు పాల బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాల రైతులను ప్రోత్సహించేది పోయి పాల కేంద్రాలలో పాలను రిజెక్ట్ చేస్తున్న పరిస్థితి గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా కనబడుతున్న.ది ఇదేమిటని అడిగితే తమకు పాలు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, మీరు వేరే ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని డైరీలో ఉన్న పాలు పోసుకునే యజమాని బహిరంగంగా చెబుతున్నారు ఒక వైపు అందరు పాలు ఉత్పాదకత పెంచమని ప్రభుత్వాలు మహిళా యువ శక్తులకు ప్రోత్సహిస్తున్నారు. డైరీలో సెంటర్లలో పాలు మాకు అమ్ముడుపోతలేవని బిల్లులు నిలిపివేసినటువంటి పరిస్థితి సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పడింది కొన్ని పాల కేంద్రాలలో సొసైటీలో ఉన్నటువంటి రైతులు దగ్గర ఉన్న కమిషన్లు రూపంలో నిల్వ ఉన్నటువంటి డబ్బులను పాల రైతులకు పంచుతుంద్రు మరికొన్ని సెంటర్లలో వాయిదాలు పెట్టి పాల రైతులను రేపు వస్తాయి మాపు వస్తాయని సమయం పాలన చేస్తున్నారు పాడి పశువులకు దానా కుడిది పచ్చి గడ్డి తౌడు మెయింటెనెన్స్ ఖర్చులు పెరిగిపోయినవి పాల రైతులకు ధరలు మాత్రం గత మూడు సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి పెరిగినటువంటి దాఖలాలు లేవు. పాల కేంద్రాలలో ఎన్నికలు కూడా జరపడం లేదు కొన్ని పాల కేంద్రాలలో దాదాపు పది సంవత్సరాలు ఎన్నికలు జరగలేదు ఇప్పటికైనా ప్రభుత్వం పాల రైతుల మీద దష్టి పెట్టి పాల రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది లేని విషయంలో బాల రైతులను ఏకం చేసి పాల కేంద్రాల ముందు నిరసన తెలుపుతూ జిల్లా కేంద్రాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము







## నాగళ్లకునమస్కరిస్తూ....

గుప్పెడుగింజల్ని
దోసిట్లోకితీసుకొనిజి
గుండెనిండాఊపిరిపీల్చుకుంటున్నా
పిడికెడుమట్టినిజి
నొసటరాసుకొనిజి
నాగళ్లకునమస్కరిస్తున్నా...

పొలాల్నివిడిచిజి
పొలిమేరలుదాటిజి
ముళ్ళకంచెల్నిచేధించి
జలఫిరంగుల్నిజయించి
నవశకానికినాందిపలికిన
కొయ్యకాళ్ళకు మొక్కుతున్నా...

మర్రిఊడల్లా
పొలాల్లో ఉరితాళ్ళు
వేలాడొద్దన్నదేకదావాళ్ళతండ్లాట
చేలల్లోజి
కలుపుమొక్కలపెత్తనం
వద్దనేదేకదావాళ్ళకొట్లాటజి


టిక్రి లఖింపూర్ కేరీ
హస్తిన ఘాజీపూర్
నొయిడా షాజహాన్ పూర్
ఊరూరా నెత్తురు తర్పణం

ఇనుపడెక్కలకింద
పూలరెక్కల్లా రాలినా
అడుగడుగునాపిడికిల్లుమొలిపించి
గమ్యాన్నిముద్దాడినజి
ఉక్కు సంకల్పం

పాలకులమెడలువంచి
పాదుషాల పొగరుదించి
నవనాడుల్లో జవజీవాల్నిసూరిపోసిన
మట్టిపాదాలకుజి
మనస్ఫూర్తిగాప్రణమిల్లుతున్నా....

– కొండి మల్లారెడ్డి























# భూసార పరీక్షలు... దాని ప్రయోజనాలు



వ్యవసాయ రంగంలో అతి ప్రధానమైనది భూసార పరీక్ష. పంట వేసే ముందు భూసార పరీక్షలు చేపిస్తే అందులో ఎటువంటి పోషకాలు ఉన్నాయో పూర్తిగా తెలుస్తుంది.

అప్పుడు మనం వేసే పంటలో కొన్ని ముఖ్య జాగ్రత్తలు తీసుకుంటే తక్కువ ఖర్చుతోనే అధిక దిగుబడి సాధించవచ్చు.జహీరాబాద్ డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ కృషి విజ్ఞాన కేంద్రం చెందిన భూసార పరీక్ష నిపుణులు స్వామి పరిశోధనల ప్రకారం ప్రతి వ్యవసాయ భూమికి భూసార పరీక్ష అనేది శ్రీరామరక్ష లాంటిదని తెలిపారు.ఇక వ్యవసాయానికి భూమి, పెట్టుబడి, నీరు అవసరం.అందులో ప్రధానమై నది భూమి అని మనందరికీ తెలిసిందే. అందుచేతనే భూమికి భూసార పరీక్ష చేస్తే భూమిలో ఉండే పోషకాలు ఏమిటో మనకు తెలుస్తుంది.తద్వారా పంట వేశాక పోషకాల లోపం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుంది.భూసార పరీక్ష వల్ల ఎంత మోతాదులో ఎరువుల అవసరం ఉంటుంది. ఎంత మోదాదులో పోషకాల అవసరం ఉంటుంది అనేది తెలుస్తుంది. పైగా పెట్టుబడి భారం కూడా చాలావరకు తగ్గుతుంది.మరి ఈ భూసార పరీక్ష ఎలా చేయించాలి అంటే, ఒక ఎకరం విస్తీర్ణంలో ఉండే పొలంలో దాదాపుగా 10 నుంచి 15 ప్రదేశాల్లో కొంత మట్టిని సేకరించాలి.

మనం ఎక్కడెక్కడ నుండి మట్టి గ్రహించామో ఆ ప్రాంతాన్ని కూడా గుర్తుంచుకోవాలి.ఎందుకంటే మనం ఇచ్చే మట్టిలో ఉండే సారం పైనే ఫలితాలు ఆధారపడి ఉంటాయి.భూమిపై ఒక అంగుళం మట్టి తీసేసి తర్వాత కొంత మట్టిని తీసుకొని ఆ మట్టిని శుభ్రపరచిన బండపై పోయాలి. ఇలా 10 నుండి 15 విడి ప్రాంతాల్లో తీసుకున్న మట్టిని అంతా కలిపి గుండ్రని ముద్ద లాగా చేసి నాలుగు భాగాలుగా విభజించాలి.

ఈ నాలుగు భాగాలను విడివిడిగా ముద్దలు లాగా చేసుకుని మళ్లీ నాలుగు ముద్దలను కలిపి ఒకే గుండటి ముద్దలాగా చేసి అందులోంచి ఒక అర కిలో మట్టిని, నీడలో ఆరబెట్టి శుభ్రమైన గుడ్డ సంచిలో వేసి భూసార పరీక్ష కేంద్రానికి పంపాలి.

# ఉల్లి సాగు విధానం



ఒక్క స్థిరమైన ధరలేని పంట ఏదైనా ఉంది అంటే అది ఉల్లిగడ్డ పంట అని చెప్పుకోవచ్చు. ఒకనోక్క సమయంలో ధర ఆకాశాన్ని అంటుతుంది. రైతుల చేతికి పంట వచ్చే సమయానికి మళ్ళి ధరలు నేలచూపులు చూస్తాయి. కనిష్ట మరియు గరిష్ట ధరల మధ్య వ్యత్యాసం కూడా చాల ఎక్కువగా ఉంటుంది.

## నారు పెంచే విధానం

నారు మొక్కలు పెంచడానికి ఎంచుకున్న భూమిని నేలకు 6 అంగుళాల ఎత్తులో బెడ్డుల రూపంలో మట్టిని పోసుకోవాలి. బెడ్డుకి, బెడ్డుకి మధ్య కనీసం ఒక్క అడుగు దూరం ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి. ఇలా కాలినడక దారి ఉండడం వలన కలుపు నివారణ, నీరు అందించడానికి, సస్యరక్షణకు అనువుగా ఉంటుంది. విత్తనాలు వేసుకునేముందు విత్తనాల మధ్య సమాన దూరాలు ఉండేలా గుర్తులు లేదా గీతలు గీసుకొని విత్తనాలు విత్తుకోవాలి. ఒక్క ఎకరానికి కనిష్టంగా 3 నుండి గరిష్టంగా 4 కిలోల విత్తనాల వరకు అవసరమవుతాయి. విత్తుకునే ముందు విత్తనాలను జీవమృతంతో లేదా ఒక్క కిల్లో విత్తనానికి 8 గ్రాముల ట్రైకోడెర్మ విరిడీ

మిగతా 11లో



# నీలి విప్లవం

- ఇంకా టెండర్లు పిలవని వైనం... పిల్లల సేకరణకు రెండు నెలల సమయం
- రాష్ట్రంలో గతేడాది 86.5 కోట్ల చేప పిల్లల పంపిణీ
- 23748 నీటి వనరులు...5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి సామర్థ్యం
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 642 మత్స్య సహకార సంఘాలు..50 వేల మంది జీవనోపాధి
- ఉచిత పిల్లల పంపిణీతో ఆదాయం, ఉపాధిని కల్పిస్తున్న చేపల పెంపకం
- ప్రభుత్వం సాయం చేయాలని మత్స్యకారుల డిమాండ్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదాయం, ఉపాధిని కల్పిస్తూ శరవేగంగా అభివృద్ధి చెందిన మత్స్య పరిశ్రమకు సర్కార్ సాయం ఎంతైనా అవసరం. వేలాది మత్స్య సొసైటీల్లో లక్షలాది మంది వృత్తిదారులు జీవనోపాధి పొందుతున్నారు. ప్రాజెక్టుల నిర్మాణం వల్ల నీటి వనరులు పెరడంతో చేపల ఉత్పత్తి ఘననీయంగా వస్తుంది. ఉచిత పిల్లల పంపిణీ వల్ల చేపల పెంపకం లాభసాటిగా మారింది. ప్రస్తుత ప్రభుత్వం ఏ నిర్ణయమూ తీసుకోలేదే. జూన్ వచ్చినా టెండర్లు పిల్వకపోవడంతో 'నీలి విప్లవంపై నీలి నీడలు' కమ్ముకున్నాయి. చేప పిల్లల్ని వదిలే సమయం సమీపిస్తుండడంతో వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారు. ఉచిత పిల్లలు కాకపోయినా సొసైటీలకు సర్కార్ నేరుగా ఆర్థిక సహాయం అందించాలని వృత్తిదారులు కోరుతున్నారు.

రాష్ట్రంలో 23748 నీటి వనరుల్లో చేపలు పెంచుతున్నారు. తెలంగాణ వచ్చాక చేపల ఉత్పత్తి ఘననీయంగా పెరిగింది. ప్రస్తుతం 4.5 లక్షల టన్నుల వరకు ఏటా చేపల ఉత్పత్తి జరుగుతోంది. ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తే ఇది మరింత లాభసాటిగా మారుద్దని మత్స్యకారులు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5112 మత్స్య సంఘాలేర్పడగా వీటిల్లో సుమారు 4 లక్షల మంది వృత్తిదారులున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల సిద్దిపేట జిల్లాలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయకమ్మ సాగర్, సంగారెడ్డి జిల్లాలో సింగూరు జలాశం, మెదక్ జిల్లాలో నవదుర్గ వంటి ప్రాజెక్టుల అభివృద్ధితో వేల సంఖ్యలో చెర్వులు, కుంటలు, వాగులు ఇతర నీటి వనరులులకు నీటి లభ్యత పెరిగింది. వీటిల్లో మత్స్యకారులు చేపల్ని పెంచుకుని జీవనోపాధి పొందుతున్నారు. నీటి వనరులు పెరిగినందున ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా గత ప్రభుత్వంలో ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సంఖ్య పెరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 642 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలున్నాయి. వీటిల్లో 50 వేల మంది వరకు వృత్తిదారులు సభ్యులుగా ఉన్నారు. ఏటా 60 వేల టన్నుల వరకు చేపల ఉత్పత్తి జరుగుతుంది. మత్స్యకారుల ఆదాయాన్ని పెంచేందుకు గత ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల్ని పంపిణీ చేసింది. ప్రస్తుత ప్రభుత్వం చేప పిల్లల పంపిణీపై ఏ నిర్ణయమూ తీసుకోలేదు. బీసీ జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్, బెస్త మత్స్యకారులకు ఏ రూపంలో సాయం చేస్తారనేది ప్రభుత్వం చెప్పాలని మత్స్యకార సంఘాలు కోరుతున్నారు.

## గతేడాది 86.5 కోట్ల చేప పిల్లల పంపిణీ

మత్స్య సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఉచితంగా చేప ప్లిల్ని పంపిణీ చేసింది. ఈ పథకం ఏటా అమలయ్యేది. గతేడాది ఇదే సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లోని మత్స్య సొసైలీలకు ఉచితంగా చేప పిల్లల్ని పంపిణీ చేశారు. సుమారు 5112 సొసైటీలకు రూ. 82 కోట్ల వ్యయంతో 77 కోట్ల బొచ్చ, రవ్వ, బంగారుతీగ వంటి రకాల చేప పిల్లల్ని అంద జేశారు. లాభసాటిగా ఉండేందుకు రూ.22 కోట్ల వ్యయంతో 9.5 కోట్ల రొయ్య పిల్లల్ని కూడా పంపిణీ చేశారు. మొత్తం రూ.104 కోట్ల వ్యయంతో 86.5 కోట్ల చేప పిల్లల్ని మత్స్య సంఘాలకు పంపిణీ చేసి చెర్వుల్లో వదిలారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా 12.27 కోట్ల చేప పిల్లల్ని పంపిణీ చేశారు. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల్ని పంపిణీ చేయడం, చెర్వులు, కుంటలు, రిజర్వాయర్లు నిండి మత్తడి దూకడంతో చేపల ఉత్పత్తి గతేడాది 4.5 లక్షల టన్నుల వరకు సాధించబడింది.

## ఉమ్మడి మెదక్ జిల్లాలో 12.27 కోట్ల పిల్లల పంపిణీ

ఉమ్మడి మెదక్ జిల్లాలో గతేడాది 12.27 కోట్ల చేప పిల్లల్ని పంపిణీ చేశారు. మెదక్ జిల్లాలో 272 మత్స్య సంఘాలుండగా వీటిల్లో 17500 మంది వృత్తిదారులున్నారు. జిల్లా వ్యాప్తంగా 1614 చెర్వుల్లో చేపలు పెంచుతున్నారు. జిల్లాలో గతేడాది 4.28 కోట్ల చేప పిల్లల్ని వదిడం వల్ల జిల్లా వ్యాప్తంగా 31500 టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది. సిద్దిపేట జిల్లాలో 281 మత్స్య సంఘాలుండగా వీటిల్లో 20731 మంది వృత్తిదారులున్నారు. గతేడాది జిల్లా వ్యాప్తంగా 1637 నీటి వనరుల్లో 4.59 కోట్ల చేప పిల్లల్ని పంపిణీ చేశారు. దీంతో జిల్లాలో 19500 టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది. సంగారెడ్డి జిల్లాలో 189 మత్స్య సంఘాలుండగా వీటిల్లో 10874 మంది వృత్తిదారులున్నారు. జిల్లాలో గతేడాది 1160 నీటి వనరుల్లో 3.40 కోట్ల చేప పిల్లల్ని వదిలారు. దీంతో జిల్లాలో 18400 టన్నుల చేపల ఉత్పత్తి సాధించబడింది.

## టెండర్లు పిల్వని ప్రభుత్వం

చేప పిల్లల పంపిణీ కోసం ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా టెండర్లు పిలిచేది. గతేడాది ఏప్రిల్‌లో టెండర్లు పిలిచి జూన్ వరకు ఖరారు చేసి చేప పిల్లల సరఫరాకు ఆదేశాలిచ్చింది. జూన్, జులై మాసాల్లో వర్షాలు పడి చెర్వులు నిండినందున చేప పిల్లల్ని పంపిణీ చేశారు. చేప పిల్లల్ని ఉత్పత్తి కేంద్రాల నుంచి సేకరించి సొసైటీలకు అప్పజెప్పి చెర్వుల్లో వదిలేందుకు కనీసం రెండు నెలల సమయమన్నా పట్టుది. ప్రస్తుతం జూన్ మాసం సగం పూర్తయ్యినా ప్రభుత్వం ఇంకా టెండర్లు పిల్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం పాత పద్దతిలో ఉచితంగా చేప పిల్లల్ని పంపిణీ చేయాలని బావించట్లేదని చెబుతున్నారు. నేరుగా మత్స్యకారులకే ఆర్థిక సహాయం అందించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు.

## ముంచుకొస్తున్న సీజన్... కురుస్తున్న వర్షాలు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 4411 నీటి వనరుల్లో చేపలు పెంచుతున్నారు. ఈ ఏడాది నైరుతీ వర్షాలు కురుస్తున్నందున జూన్, జులైలో చేప పిల్లల్ని వదిలితే మంచి సైజు పెరగుతాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇప్పటికే వానా కాలం వర్షాలు కురుస్తున్నాయి. ఈ ఏడాది జూన్‌లో సంగారెడ్డి జిల్లాలో సాధారణ వర్షాపాతం 58.4 మిల్లీ మీటర్లు కాగా ఇప్పటికే 93.6 మి.మీ వర్షం పడింది. మెదక్‌లోనూ 61.5 మిల్లీ మీటర్ల సాధారణ వర్షాపాతం కాగా ఇప్పటికే 77.2 మి.మీ వర్షాపాతం నమోదైంది. సిద్దిపేట జిల్లాలో 55.0 సాధారణ వర్షాపాతం కాగా ఇప్పటికే 56.3 మిల్లీ మీటర్ల వర్షాఫాతం నమోదైంది. ఇప్పటికే వర్షాలు కురుస్తుండడంతో చెర్వుల్లో నీటి మట్టం పెరుగుతుంది. జులై వరకు చేప పిల్లల్ని వదిలేస్తే ఉత్పత్తి ఆశించిన మేరకు వస్తదని వృత్తిదారులు పేర్కొంటున్నారు.

## చేప పిల్లల పెంపకానికి ఆరు నెలల కాలం

చేపలు కనీసం కిలో సైజు పెరగాలన్నా ఆరు నెలల సమయమైనా పడుతుంది. 40 రోజుల వయసున్న చేప పిల్లలు (35-40 ఎంఎం) సౌఐజు పిల్లలు, లేదంటే 75 రోజుల వయసున్న పెద్ద సైజు పిల్లలు (80-100 ఎంఎం) సరఫరా చేసేది. వాటిని పెంచితేనే ఆరు నెల్లు పట్టేది. ఇప్పుడు ఆలస్యమైతే అంతకంటే ఎక్కువ సైజు పిల్లల్ని చెర్వుల్లో పోసుకోవాల్సి వస్తది. అందుకు పిల్లల ధర భారం కూడా పెరుగుద్దని పెంపకందార్లు అభిప్రయాపడుతున్నారు. కనీసం జూన్, జులై, ఆగస్టు మాసాల్లో చేప పిల్లల్ని చెర్వుల్లో వదిలితే అవి పెరిగాక జనవరి నుంచి మార్చి వరకు చేపల్ని పట్టుకునేందుకు వీలుంటదని, ఆలస్యమైతే ఎండల తీవ్రత వల్ల చేపలు చనిపోతాయంటున్నారు.

# నోరూరించే జీవ వైవిధ్య రుచులు..

- పాత పంటలతో అల్పాహారం
- దేశంలోనే ఏకైక చిరుధాన్యాల హెూటల్



నవతెలంగాణ-జహీరాబాద్

నోరూరించే కొర్ర అన్నం, ఘుమఘుమలాడే సామ పాయాసం, కురగాయలన్నింటి కలిమి కోర్ర కిచిడి, అరుగుల దోశ, ఉత్తప్ప, జొన్నానుకల మసాలాంటి, కొర్ర అప్పడాలు, దోశ, ఇడ్లీ, లడ్డు, మసాల రైస్, మురుకులు, నూనెపోలేలు, రాగి గర్జలు, పకోడి, సజ్జలతో తయారైన రోటి, పకోడి, సామల పిండితో రోటి లాంటివి ఆ చుట్టు పక్కల వారికి ఘుమఘుమలాడే పసందైన వంటకాలు, పూర్థిస్థాయిలో పోషక లవణాలు కల్గిన పుర్తిస్థాయి శాఖహార భోజనాన్ని డీడీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కేఫె ఎత్నిక్ హెూటల్ అందిస్తున్నది.

జహీరాబాద్ మండలంలోని పస్తాపుర్ గ్రామ పరిధిలో జీవ వైవిధ్య పంటల పరిరక్షణకు దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ(డీడీఎస్) రెండున్నర దశాబ్దాలుగా కృషి చేస్తోంది. అందులో భాగంగా ప్రాతీయంగా పండే తృణ ధాన్యాలతో ఆహారాన్ని అందించేందుకు కేఫె ఎత్నిక్ పేరిట దేశంలోనే తొలి చిరుధాన్యాల భోజనశాలను 2006 జనవరి 26న ప్రారంభించారు. అందులో పుర్తిస్థాయి వెజిటేరియన్ తృణదాన్యలతో తయారు చేసిన 25 రకాల వంటకాలు అందుబాటులో ఉంటాయి.



## గోధుమ, వరి వంటకాల కంటే పౌష్టికం

ఈ హెూటల్‌లో తయారు చేయు వంటకాలు గోధుమ, వరి గింజల నుంచి తయారు చేసిన వంటకాల కంటే చిరుధాన్యాల నుంచి తయారు చేసిన వంటకాలు పౌష్టికంగాను, పోశక విలువలు అధికంగా కలిగి ఉంటాయి. బి-విటమిన్, సియాసిన్, బీ-6, పోలిక్ యాసిడ్, కాల్షియం,ారన్, పొటాషియం, జింక్, లాంటి ఖనిజ లవణాలు చిరు ధాన్యాల్లో పుష్కలంగా ఉంటాయి.

## నోరూరించే జొన్న, తయిద లడ్డులు..

మాంసకృత్తులు అధికంగా ఉన్న జొన్న లడ్డులు రెండ్రోజులకు ఒకసారి తింటే ఆరోగ్యానికి మంచిదంటారు. బలవర్ధకమైన ఆహారం కనుక శరీరాభి వృద్దికి ఎంతో ఉపయోగపడుతుంది. తైద లడ్డులు తినడం వల్ల జీర్ణశక్తిని పెంచుతుంది. శరీరంలో రక్తం అభివృద్దికి ఎంతో దోహదపడతాయి.

## -జొన్నరొట్టె పుండి కూర

పుండి కూర వండుతుంటే.. గల్లీ మొత్తం ఘుమఘుమలాడుతుంది. దీనికి అనుబంధంగా సాయిజొన్న, పచ్చ, ఎర్రజొన్నల రొట్టెలు ఉంటే చాలు ఆ రోజూ భోజనమే అద్భుతమే. పుండి కూరలో పుష్కలంగా సి-విటమిన్ ఉన్నాందున కనీసం నెలలో ఒక సారైనా తినాలని వైద్యులు కూడా సూచిస్తుండడం గమనార్హం.

## సజ్జ కుడుములు..

సజ్జ పిండితో తయారు చేసిన కుడుములు రుచికంగా ఉంటాయి. వాటిని తయారు చేసేటప్పుడు అందులో ఖాజూ, బాదం, లవంగాలు, లాంటి సుగంద ద్రవ్యలను వాడటంతో ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. దూర ప్రాంతాల వారు తీసుకెళ్లి.. భద్రపర్చడానికి వీలు ఉంటుంది.

## తైదరోట్టెలు, గర్జలు.. కోర్రాట్లిలు..

తైద ధాన్యంతో తయారు చేసిన రొట్టెలు, గర్జలు, చిన్నారులకు పేద్దలకు జీర్ణ శక్తి పేంచేందకు ఉపయోగ పడుతాయి. కోర్రలతో తయారు చేసిన దోశలు,ాట్లిలు, లడ్డు, మసాల రైస్‌లు కుడ అరోగ్యానికి ఎంతో మంచిది. ఎంతో ఉపయోగ పడుతాయి.

## కోర్ర అన్నం, మురుకులు . .

అంధ్ర, కర్ణాటక, మహరాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నా జహీరాబాద్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో ఉంటారు. ఆయా రాష్ట్రాల్లో అన్నానికి ప్రాధాన్యత ఇస్తారు. కాబట్టి ఆరోగ్యకరమైన కొర్ర అన్నానికి మంచి స్పందన వస్తోంది. వరు తృణధాన్యాలతో పండించిన వంటకాలను బలే ఇష్టంగా తింటారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు

- మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి.అఫ్రోజ్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలంలోని రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి.అఫ్రోజ్ 'నవతెలంగాణ'కు తెలిపారు. 'నవతెలంగాణ' అడిగిన పలు ప్రశ్నలకు అఫ్రోజ్ చెప్పిన సమాధానాలు ఆయన మాటల్లోనే....

**నవతెలంగాణ : ఈ వ్యవసాయ సీజన్‌లో రైతులు ఏ ఏ పంటలు, ఎన్ని ఎకరాల్లో వేశారు?**

ఏవో: మండలంలో పత్తి, వరి, కంది, మొక్కజొన్న, ఉద్యాన పంటలు వేశారు.అందులో పత్తి 11,500, వరి 20 వేలు, కంది 700, మొక్కజొన్న 150 ఎకరాల్లో వేశారు.

**నవతెలంగాణ : ఎరువులు, పురుగుల మందులు రైతులకు అందుబాటులో ఉన్నాయా?**

ఏవో: అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం పురుగుల మందు అవసరం లేదు. కేవలం కలుపు మందు అవసరం. అది అన్ని షాపులలో అందుబాటులో ఉంది.

**నవతెలంగాణ: అంతర పంటల సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారా?**

ఏవో: పత్తి, మొక్కజొన్నలో గతంలో అధికంగా అంతర పంటగా కంది వేసేవారు. అయితే ఇప్పుడు అంతర పంటగా తగ్గి నేరుగా కంది వేస్తున్నారు.

**నవతెలంగాణ: షాపులలో 20 - 20, డీఏపీ ఎరువులు అందుబాటులో ఉన్నాయా?**

ఏవో: 20-20, 0-13 సుమారు 200 టన్నులు, యూరియా 350 టన్నులు, డీఏపీ 80 టన్నులు, పొటాష్ 90 టన్నులు అందుబాటులో ఉన్నాయి.

**నవతెలంగాణ: వానకాలం పంటల్లో రైతులు తీసుకోవలసిన రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నారా? ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?**

ఏవో: వాన కాలంలో అధిక వర్షాలు పడినప్పుడు పత్తిలో కలుపు వస్తుంది. కలుపును ఎప్పటికప్పుడు తీసివేయాలి. అలాగే వరి, మొక్కజొన్న, కందిలో విత్తన శుద్ధి చేయడం ద్వారా ముందస్తుగా తెగుళ్ల బారి నుంచి పంటను కాపాడవచ్చు అని అవగాహన కల్పిస్తున్నాము.

**నవతెలంగాణ: పంటల సాగుపై వర్షాల ప్రభావం ఎలా ఉంటుంది ?**

ఏవో: ఈ సంవత్సరం వర్షపాతం సాధారణ వర్షపాతం కంటే తక్కువగా ఉన్నది. దీనివల్ల పంట ఎండిపోయే అవకాశం ఉంది. గానీ ఇప్పటివరకు అలాంటి డ్రై సెల్స్ ఇంకా రాలేదు. కాబట్టి పంటలకు ఎలాంటి నష్టం లేదు.

**నవతెలంగాణ: పంటల సాగుపై రైతులకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు?**

ఏవో: రైతులు ఎప్పుడు ఒకే పంట వేయకుండా పంట మార్పిడి చేసుకోవాలి. దీనివల్ల చీడ పీడల బారి నుంచి అలాగే కలుపు నుంచి పంటలను కాపాడవచ్చు. సాధ్యమైనంత వరకు వరి, కంది, మొక్కజొన్నకు విత్తన శుద్ధి చేసుకోవాలి. దీని నుంచి కూడా పంటను చీడ పీడల, తెగుళ్ల బారి నుంచి కాపాడుకోవాలి.

# భూములకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

- డీలర్ నుంచి రైతు రసీదు పొందాలి
- గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్



నవతెలంగాణ -గజ్వేల్

భూములకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలని అప్పుడే రైతు అధిక దిగుబడలు పొందుతారని గజ్వేల్ వ్యవసాయ ఏడ ఏ బాబు నాయక్ తెలిపారు. 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ గజ్వేల్ వ్యవసాయ ఏడిఏ పరిధిలో వర్షాకాలం పంటల సాగు సాగు చేస్తున్నారని ఆయన చెప్పారు. రైతులు మట్టి నమూనాలు పరీక్షలు ఇంతకుముందే నిర్వహించినందున చాలామంది రైతులు సూచనలు సలహాలు పాటిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వర్షాకాలంలో సైతం రైతులు భూములకు అనుగుణంగా పంటలు సాగు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ పరిధిలోని గజ్వేల్, కొండపాక, రాయపోల్ మండలాల్లో పంటలు సాగు చేసే రైతులకు అన్ని అందుబాటులో ఉంచామని ఆయన చెప్పారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే రైతులకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నామని ఆయన అన్నారు. గజ్వేల్ డివిజన్లో రైతులు సాగు చేసే పంటలకు కావలసిన ఎరువులు, ఫర్టిలైజర్స్, విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ డివిజన్లో పత్తి సాగు 26,476 ఎకరాలలో సాగు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వరి 51,488 ఎకరాలు, మొక్కజొన్న 33,17 ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న విత్తనాలు పత్తి ప్యాకెట్లు 15000, వరి 13200, మొక్కజొన్న 250 క్వింటాళ్లు అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం రైతుకు కావలసిన 52,952 పత్తి ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. వరి సీడ్స్ 1255 క్వింటాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. మొక్కజొన్న 232 క్వింటళ్లు ఉన్నాయన్నారు. గజ్వేల్ డివిజన్లో ఎరువులు యూరియా అవసరం 9250 టన్నులు అవసరం ఉండగా ప్రస్తుతం ఈ నెలలో అవసరం ఉన్నా 350 టన్నులు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. కాంప్లెక్స్ 7500 టన్నుల అవసరముండగా ప్రస్తుతం నిల్వకు 550 టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. డి ఏ పి 6200 టన్నులు అవసరం ఉండగా ప్రస్తుతం 299 టన్నులు నిల్వకున్నయన్నారు. పొటాష్ 4200 టన్నులు అవసరం ఉండగా ప్రస్తుతం నిల్వకు 125 టన్నుల పొటాష్ అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. ప్రతి నెలకు అవసరాన్ని బట్టి ఎరువులు ఫర్టిలైజర్‌కు అందజేస్తామని ఆయన చెప్పారు. అదేవిధంగా డీలర్ల వద్ద రైతు తీసుకుంటున్న ఫర్టిలైజర్, విత్తనాలకు రసీదు పొందాలని అధిక రేట్లకు ఇచ్చినట్లయితే సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. రైతులకు సూచనలు సలహాలు అందిస్తున్నామని ఆయన చెప్పారు. గజ్వేల్ వ్యవసాయ సబ్ డివిజన్లోని కొండపాక, గజ్వేల్, రాయపోల్ మండలాల్లో రైతులకు కావలసిన సమాచారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రతి విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి క్రింది స్థాయిలో వారు సూచనలు సలహాలు అమలు చేస్తున్నామన్నారు. ఇటీవల నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఉన్నంత అధికారులు పలు సూచనలు సలహాలు ఇచ్చారని వాటిని రైతులకు వివరిస్తున్నట్లు ఆయన చెప్పారు.

# వర్షాకాలంలో సరైన సమయంలో వరి నార్లను పోసుకోవాలి

- రైతన్న వరి నాటును నెల ముందుకు జరపాలి
- వ్యవసాయ అధికారుల సూచన



అవగాహన ఉండాలి.



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో 16 గ్రామాలకుగాను 9 రెవెన్యూ గ్రామాలున్నాయి. మండల భూవిస్తీర్ణం 19.500 ఎకరాలు ఉండగా, సూమారు17వేల ఎకరాల భూమిసాగులో ఉంది. రైతులు 10.500 మంది, ఇందులో వరి 7.500 ఎకరాలు, పత్తి 4వేల ఎకరాలు, కూరగాయలు 3వేల ఎకరాలు, మొక్కజొన్న 1200 ఎకరాలు, ఆయిల్ పామ్ 500 ఎకరాలు, పండ్లతోటలు 1300 ఎకరాలు, ఇతరములు సాగు చేస్తారు.

రైతులు ఆశించిన దిగుబడులు సాధించాలంటే సాగులో విత్తనాలు విత్తే సమయం అత్యంత కీలకమని, గత కొన్ని ఏండ్లుగా కురుస్తున్న వర్షాలు, ప్రభుత్వం నిర్మించిన భారీ నీటిపారుదల ప్రాజెక్టుల వలన భూగర్భ జలాలు పెరిగి నీటి సదుపాయం భారీగా పెరగడం వలన వరి సాగు విస్తీర్ణం విపరీతంగా పెరిగిపోయింది. సిద్దిపేట జిల్లాలో వరి సాగు 45వేలు నుంచి నేడు 3లక్షల 50 వేలు ఎకరాలకు విస్తరించిందని వ్యవసాయ ఆధికారులున్నారు. రైతులు మాత్రం పాత పద్ధతి ప్రకారం వర్షాలు మొదలైన తర్వాత నార్లు పోయడం తద్వారా ఆలస్యం కావడంతో ఆశించిన స్థాయిలో దిగుబడి రాదని వ్యవసాయ అధికారు తెలుపుతున్నారు. సమృద్ధిగా నీటి సౌకర్యం ఉన్నప్పటికీ కూడా రైతులు అదే పాత పద్ధతిని కొనసాగిస్తున్నారు. దీనివల్ల పంట దిగుబడి తగ్గడంతో పాటు ఇతర సమస్యలు కూడా తలెత్తుతున్నాయి.రైతులకు కచ్చితంగా

**వరి సాగులో ప్రధానంగా....**

1. దీర్ఘకాలిక రకాలు అనగా 150 రోజుల వ్యవధిలో పండే రకాలు (జూన్ 30 వరకు విత్తుకోవాలి)
ఉదా: బీపీటీ 5204, జై శ్రీరామ్, చింటు
2. మధ్యకాలిక రకాలు అనగా 135 రోజుల వ్యవధిలో పండే రకాలు (జూలై 15 వరకు విత్తుకోవాలి)
ఉదా: జేజీఎల్ 24423, తెలంగాణ సోనా, బతుకమ్మ
3.స్వల్పకాలిక రకాలు అనగా 120 రోజుల వ్యవధిలో పండే రకాలు (జూలై 30 వరకు విత్తుకోవాలి)
ఉదా: అంజన, ఎంటీయూ-1010

ఇలా రోజులలో తేడా ఉండే రకాల వలన ముందు ముందు నాట్లు వేసుకోకపోతే జరిగిన నష్టాలు అనేకం కావున రైతులు పాత పద్ధతి మార్చుకోవాలి.

# కరుణించని వరుణుడు...ఆందోళనలో రైతులు

**కరుణించని వరుణుడు... ఆందోళనలో రైతులు**
**గత ఏడాదితో పోలిస్తే సాగు అంత అంతే**



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

వర్షాకాలం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నప్పటికీ కురవని వర్షంతో రైతులు వరి సాగు, నాగలి పట్టి దున్నని పరిస్థితి నెలకొంది.గత సంవత్సరం ఇప్పటికే వర్షాలు పుష్కలంగా పడి జూలై నెలలో మొత్తం వరి, పత్తి సాగులు చేసుకున్నారు ఈ ఏడాది జూలై నెల గడుస్తున్నప్పటికీ వర్షాలు లేక సాగు చేయడం లేదు నీళ్లున్న కొంతమంది రైతులు మాత్రం ఎకరం, రెండు ఎకరాలు పొలాలు దీన్ని వరి సాగు చేసుకుంటున్నారు. అది కూడా నీళ్ల లేక ఎండిపోయే పరిస్థితి నెలకొంది. రైతులు దీనమైన పరిస్థితిలో ఉన్నారు. వానలు పడితే తప్ప రైతుల్లో ఆనందం కనబడే పరిస్థితి లేదు. గత సంవత్సరం జూన్ లో తక్కువ వర్షపాతం, జులైలో ఎక్కువగా వర్షాలు కురిసాయి. ఈ ఏడాది జూన్ లో ఎక్కువ వర్షలు కురిసి ,జులైలో తక్కువ పడుతున్నాయి. జూలైలో కురిసే వర్షాలతో

మిగతా 12లో

# ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం

**జిల్లా వ్యవసాయ అధికారి టి మహేష్,**

నవ తెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఖరీఫ్ ప్రణాళికను సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి టి.మహేష్ తెలిపారు. ఆయన నవ తెలంగాణతో ముఖాముఖి మాట్లాడుతూ రైతులకు అవసరమైన పలు సూచనలు చేశారు.

**నవ తెలంగాణ : వానకాల సాగుకు మీ ప్రణాళిక ఏమిటి?**

జి.వ్య.అ : వానాకాలం సాగుకు జిల్లా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశాము. ముందుగానే జిల్లా అధికారులు సాగుకు అవసరం మేర విత్తనాలు, ఏరువుల వివరాలను సేకరించాము. గత వానా కాలంలో 20/12/2023 వరకు 533,270.29 లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ఈ ఏడాది 146,830.85 ఎకరాల్లో సాగుకు అంచనా వేశారు. గతంలో నియంత్రిత సాగు పద్ధతిలో భాగంగా మొక్కజొన్న సాగు వద్దని దానికి ప్రత్యామ్నాయంగా కంది సాగు చేయాలని రైతులకు సూచించాము. అధికారులు మొక్కజొన్న 16,612 ఎకరాల్లో సాగుకు ప్రణాళిక సిద్ధం చేశారు. జిల్లాకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగు వివరాలను ప్రభుత్వానికి అందించారు. జిల్లాలో సాగుకు నీటి వనరులు పెరగడంతో రైతులు అధికంగా వరి సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సంవత్సరం 10,323 ఎకరాల్లో వరి, పత్తి 90,915 ఎకరాల్లో, కంది 2895 ఎకరాల్లో, 16 వేల ఎకరాల్లో మొక్కజొన్న, బొప్పెర 3.1 ఎకరాల్లో ,ఎకరాల్లో ఇతర పంటలు, మొత్తంగా 1,46,830.85 ఎకరాల్లో సాగు అవుతుంది. జిల్లాలో ఈ సంవత్సరం పత్తి సాగు కోసం రైతుల సిద్ధపడుతున్నారు. 90,915 వేల ఎకరాల్లో పత్తి అనుకులంగా ఉన్నట్లు ధ్రువీకరించారు. ఈ వానాకాలం 10,323 ఎకరాల్లో వరి సాగుకు రైతులను సన్నద్ధం చేస్తున్నాము. రైతులకు ఎరువులు, విత్తనాల విషయంలో ఇబ్బంది లేకుండా ముందస్తుగానే చర్యలు తీసుకుంటున్నాము.

**నవతెలంగాణ: పంట సాగుకు విత్తనాల అవసరం గురించి మీ వివరణ ఏమిటి?**

జి.వ్య.అ : గత సంవత్సరం మూడు లక్షల 24 వేల ప్యాకెట్ల పత్తి విత్తనాలు వినియోగించగా, ఈ సంవత్సరం 356,300 ప్యాకెట్ల పత్తి విత్తనాలు అవసరమున్నట్లు అంచనా వేశాము. గత సంవత్సరం 231 క్వింటాళ్ల కంది విత్తనాలు వినియోగించగా, ఈ సంవత్సరం 220 క్వింటాళ్ల కంది విత్తనాలు అంచనా వేశాము. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విత్తనాల అవసరం ఎక్కువగా ఉంటుందని అంచనా వేయడం జరిగింది. 49,888 యూరియా, 6440 మెట్రిక్ అన్నులు డీఏపీ, 8277 మెట్రిక్ టన్నులు పొటాష్ , 51 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అవసరం ఉంటాయని అంచనా వేశాము.

**నవతెలంగాణ: రైతులకి ఎరువులు, విత్తనాలు ఎలా అందజేస్తున్నారు? అవి ఎలా ఉపయోగించుకోవాలి?**

జి.వ్య.అ : రైతులకు ఎరువులు, విత్తనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాం. ఎరువులు, విత్తనాలు జిల్లా వ్యాప్తంగా రైతులకు అందుబాటులో ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండే చర్యలో భాగంగా ప్రైవేట్ డీలర్లు, గవర్నమెంట్ అధికారులు అవగాహన కల్పించి వారి వద్ద సరిపడ ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాము. వరిలో వెదజల్లే పద్ధతితో సాగు చేస్తే ఖర్చులు తగ్గుతాయని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

**నవతెలంగాణ: నకిలీ విత్తనాల పట్ల మీ చర్యలు ఏమిటి? అలాగే రైతులకి అవగాహన ఎలా కల్పిస్తున్నారు ?**

జి.వ్య.అ : నకిలీ విత్తనాలు సరఫరాపై నిఘా పెట్టాము. వ్యవసాయ అధికారులు, పోలీసులు కలిసి జిల్లాలో 234 ప్యాకెట్ల నకిలీ విత్తనాలను పట్టుకున్నాము. జిల్లాలో 127 క్లస్టర్లలో రైతు వేదిక సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాము.

**నవతెలంగాణ: రైతు పథకాల ద్వారా రైతులకి ఎలా సహాయపడ్డారు?**

జి.వ్య.అ : రైతు బంధు పథకం గత సంవత్సరం వానాకాలం 2023-2024 వరకు 319,852 మంది రైతులకు 313.23 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించింది. ఈ సంవత్సరం ప్రభుత్వం రైతు బీమా పథకం కింద యాసంగి రైతులకు (324,141) 312.66 కోట్లు చెల్లించింది. గత సంవత్సరం ప్రభుత్వం 2022-2023లో మరణించిన 1052 రైతులను గుర్తించి 52.60 కోట్ల రూపాయలు చెల్లించింది.

**నవతెలంగాణ: రైతుల సమస్యలు, సలహాలు కోసం ఎవరిని సంప్రదించాలి?**

జి.వ్య.అ : జిల్లాలో ఆరు డివిజన్లు ఉన్నాయి, అందులో భాగంగా గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులను కలిసి రైతులు వారి సందేహాలను నివృత్తి చేసుకొని సలహాలను పొందవచ్చు.

# ఈ పంట ఏ టైమ్‌లో వేసినా లాభాలొస్తాయ్..

**ఈ పంట ఏ టైమ్‌లో వేసినా లాభాలొస్తాయ్..**

కూరగాయలకు మార్కెట్‌లో 365రోజులూ డిమాండ్ ఉంటుంది. అన్నిటి కంటే భిన్నంగా.. బెండకాయ మాత్రం అన్ని కాలాల్లోనూ సాగుకు అనుకూలమై, రైతులకు లాభాలను అందిస్తున్నది. ప్రస్తుత కాలంలో కూరగాయలు సాగుచేసే రైతులపాలిట వరంగా మారింది. రుతువు ఏదైనా విరగకాసే ఈ పంట..తకువ నీటితో ఆరుతడిగా వేసేవాటిలో ముఖ్యమైనదిగాగుర్తింపు దక్కించుకొన్నది.

బెండకాయలకు మార్కెట్‌లో ఎప్పుడూ స్థిరమైన రేటు ఉంటుంది. దీంతో చాలామంది రైతులు బెండ సాగు చేయడానికి ముందుకు వస్తున్నారు. తగిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు పాటిస్తే ఎకరానికి 10 నుంచి 12 టన్నుల దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. బెండ సాగు వివరాలు, పాటించాల్సిన మెలకువలు, సస్యరక్షణ చర్యల గురించి ఇలా వివరిస్తున్నారు.

### అనుకూలమైన నేలలు

ఉదజని సూచిక 6.0 నుంచి 6.8 వరకు ఉండే నేలలు బెండ సాగుకు అనుకూలంగా ఉంటాయి. సేంద్రియ పదార్థాలతో సమృద్ధిగా ఉన్న వదులైన, మెత్తని, బాగా ఆరిన ఇసుక నేలల్లోనూ బెండ విరగ కాస్తుంది. సారవంతమైన ఒండ్రు నేలలు, తేలికపాటి నల్లరేగడి నేలలు, గరుప నేలల్లోనూ అధిక దిగుబడి సాధించవచ్చు. అయితే, క్షార స్వభావం ఉన్న నేలలు, ఉప్పు నేలలు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని నేలల్లో బెండ సాగు మంచిదికాదు. పంట వేయడానికి ముందే భూసార పరీక్షలు, నీటి నాణ్యత పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం.

### బెండ రకాలు

బెండలో అనేక రకాలున్నాయి. అయితే, తెలంగాణ వాతావరణానికి అనుకూలమైన రకాలను ఎంచుకోవడం వల్ల ఎక్కువ దిగుబడులు పొందవచ్చు.

**సాధారణ రకాలు :** పర్భని క్రాంతి, అర్క అనామిక, అర్క అభయ, పూసా సవాన, పూసా ముఖమలి, పంజాబ్, పి-7, పి-8.

**హైబ్రిడ్ రకాలు :** వర్ష, విజయ, విశాల్, నాథ్ శోభ, మహికో హైబ్రిడ్ నం. 6, 7, 8, 10, ప్రియ, సుప్రియ, ఐశ్వర్యం మిస్టిక్, తులసి.

### విత్తనశుద్ధి

కిలో బెండ విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్, తర్వాత 10 గ్రా. ట్రైకోడెర్మా విరిడితో కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి. నాటడానికి 24 గంటల ముందు ట్రైకోడెర్మా ఎస్పీపీ (4-10 గ్రా./ కేజీ విత్తనానికి), సూడోమోనాస్ ఎస్పీ (10 గ్రా./ కేజీ విత్తనానికి) సమపాళ్లలో కలుపుకొని, విత్తన శుద్ధి చేయాలి. వీటిని రాత్రంతా తడి ఆరనిచ్చి, మరుసటి రోజు విత్తుకోవాలి.

### నేల తయారీ

హైబ్రిడ్ రకాలు ఎకరానికి ఒక కిలో చొప్పున, సాధారణ రకాలైతే ఎకరానికి రెండు నుంచి మూడు కిలోల చొప్పున అవసరం అవుతాయి. విత్తుకొనే ముందు భూమిని నాలుగైదుసార్లు కలియ దున్నాలి. ఆఖరి దుక్కిలో ఎకరానికి ఎనిమిది నుంచి పది టన్నుల పశువుల ఎరువు, 30 కిలోల భాస్వరం, పొటాష్ చొప్పున వేసుకోవాలి. సాళ్ల మధ్య 60 సెం. మీ., మొక్కల మధ్య 30 సెం. మీ. దూరం ఉండేలా విత్తుకోవాలి. విత్తిన వెంటనే నీరు పెట్టి, నాలుగైదు రోజుల తర్వాత రెండో తడి ఇవ్వాలి. మొలకలు వచ్చిన తర్వాత పాదుకు ఒక మొక్కను ఉంచి, మిగతావి తీసేయాలి.

### నీటి యాజమాన్య పద్ధతులు

బెండ సాగులో నీటి యాజమాన్య పద్ధతులను తప్పకుండా పాటించాల్సి ఉంటుంది. విత్తనాలు విత్తిన వెంటనే నీరు పెట్టాలి. ఆ తర్వాత నేల రకం, వాతావరణ పరిస్థితులను బట్టి నీటి తడులు ఇవ్వాలి. నల్లరేగడి నేలల్లో అయితే ప్రతి ఐదారు రోజులకు నీరు అందించాలి. పూత, కాయ దశల్లో మొక్కలను నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి. లేకుంటే, కాయ పరిమాణం, దిగుబడిపై ప్రభావం చూపుతుంది. ఒకవేళ నీరు తక్కువగా ఉన్నట్లయితే బిందు సేద్యం పద్ధతిని ఆశ్రయించడం మంచిది.

### సస్యరక్షణ చర్యలు

బెండలో ఎక్కువగా మొవ్వు, కాయ తొలిచే పురుగు కనిపిస్తుంది. మొక్క పెరుగుదల దశలో మొవ్వును, పూతను, కోత దశలో కాయలను తొలిచి, తీవ్ర నష్టం కలిగిస్తుంది. పురుగు ఆశించిన కొమ్మలను, పురుగు ఆశించిన చోట నుంచి అంగుళం కిందికి తుంచేయాలి. ఈ పురుగుల నివారణకు కాయలు కోసిన తర్వాత లీటర్ నీటిలో 3 గ్రా. కార్బరిల్ లేదా 2 మి.లీ. క్వినాల్‌ఫాస్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు **పిచికారీ చేయాలి.**

తేమ తక్కువగా ఉండే పొడి వాతావరణంలో బూడిద తెగులు ఎక్కువగా కనిపిస్తుంది. దీనివల్ల ఆకులు పచ్చబడి రాలిపోతాయి. నివారణకు లీటర్ నీటిలో 3 గ్రా. కరిగే గంధకపు పొడి లేదా 1 మి.లీ. డైనోకాప్ లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ కలిపి పిచికారీ చేయాలి.

పల్లాకు తెగులు సోకితే అధిక నష్టం వాటిల్లుతుంది. ఈ తెగులు సోకిన ఆకుల ఈనెలు పసుపు రంగులోకి మారి, కాయలు గిడసబారి తెల్లగా మారిపోతాయి. అర్క అనామిక, అర్క అభయ్ రకాలను విత్తుకొంటే, ఈ తెగులును నివారించవచ్చు. మొక్కల్లో పల్లాకు తెగులు కనిపిస్తే లీటర్ నీటిలో 2.5 గ్రా. క్లోరోథలానిల్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ కలిపి పిచికారీ చేయాలి.

ఎండు తెగులు నివారణ కోసం లీటర్ నీటిలో 3 గ్రా. కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపి, ద్రావణాన్ని మొక్కల మొదళ్ల వద్ద పోయాలి. దుక్కిలోనే ఎకరానికి 100 కిలోల వేపపిండిని కలుపుకున్నా, ఎండు తెగులును నివారించుకోవచ్చు.

పేనుబంక, తామర పురుగులు కనిపిస్తే, లీటర్ నీటిలో 1 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. డైక్లోరోఫాస్ కలుపుకొని పిచికారీ చేయాలి.



### కోత, దిగుబడి

బెండ విత్తనాలు వేసిన 45 నుంచి 55 రోజులకు మొదటి కోత వస్తుంది. 130 రోజుల వరకు దిగుబడిని ఇస్తుంది. ప్రతి రెండు మూడు రోజులకోసారి తప్పకుండా కాయలను తెంపాలి. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే, ప్రతిరోజూ ఎకరానికి 100 కిలోల నుంచి 150 కిలోల వరకూ దిగుబడి వస్తుంది. మొత్తంగా ఎకరానికి 80 క్వింటాళ్ల నుంచి వంద క్వింటాళ్ల వరకు దిగుబడి పొందవచ్చు. మార్కెట్లో కనీస ధర కిలోకు రూ.30 నుంచి రూ.40 వరకూ ఉన్నా, రూ.రెండు లక్షలకుపైగా ఆదాయం
ఆర్జించవచ్చు.

### కలుపు నివారణ

ఇది దీర్ఘకాలపు పంట. పంటకాలంలో సుమారు మూడు నుంచి నాలుగుసార్లు కలుపు తీయాల్సి ఉంటుంది. విత్తనాలు వేసిన రెండు వారాలకు కలుపు నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఆ తర్వాత సమస్యను బట్టి కలుపును తొలగించుకోవాలి. తోట పూర్తిగా పెరిగే వరకూ, మొక్కల వద్ద మట్టిని పారతో పైకి ఎగదోయాలి. కలుపు సమస్య, కూలీల సమస్య ఎక్కువగా ఉన్నప్పుడే రసాయన మందులు వాడాలి. కలుపు సమస్య ఎక్కువగా ఉండే నేలలైతే ఎకరానికి 100 లీటర్ల నీటిలో 500 మి.లీ. పిండి మిథాలిన్ కలిపి, విత్తనం నాటిన మరుసటి రోజే నేలపై పిచికారీ చేయాలి.

### స్థిరమైన ఆదాయం..

ఏడాది పొడవునా సాగయ్యే కూరగాయల పంట బెండ. నాలుగు నెలల కాలపరిమితి ఉండే ఈ పంటలో, హైబ్రిడ్ రకాలు అందుబాటులోకి వచ్చాక, రైతులు ఎకరానికి 100 క్వింటాళ్లకుపైగా దిగుబడి సాధిస్తున్నారు. మారెట్‌లో ఏడాది మొత్తం నిలకడైన ధర వల్ల మంచి ఆదాయం పొందుతున్నారు. పల్లాకు తెగులును తట్టుకునే రకాలు, హైబ్రిడ్ రకాలు అందుబాటులో ఉండటం వల్ల రైతులకు స్థిరమైన ఆదాయం వస్తున్నది. సకాలంలో పోషకాలు అందించి, తగిన మెళకువలు పాటిస్తే బెండలో మంచి దిగుబడి సాధించవచ్చు.

# సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తే ఎన్ని లాభాలో తెలుసా..?

వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించడం కోసం అనవసరంగా మోతాదుకు మించి రసాయన ఎరువులను ఉపయోగించడం వల్ల నేల సారం పూర్తిగా దెబ్బ తినడంతో పాటు.రసాయన ఎరువులతో పండిన పంటలు తినడం ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి.

అయితే సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే పెట్టుబడి భారం తగ్గడంతో పాటు నాణ్యమైన అధిక దిగుబడి పొందవచ్చని వ్యవసాయ క్షేత్ర నిపుణులు చెబుతున్నారు.అవి ఏమిటో చూద్దాం.

సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం అంటే. రసాయనాలు వాడకుండా ప్రకృతిలో లభించే ఆర్గానిక్ పదార్థాలను ఉపయోగించి వ్యవసాయం చేయడమే.

మన పూర్వకాలంలో సేంద్రీయ వ్యవసాయమే ఎక్కువగా ఉండేది.అందుకే అప్పటి ప్రజలు ఆరోగ్యంగా, బలంగా ఉండేవారు. ఆ తరువాత రసాయన, క్రిమి సంహారక మందులు ఉపయోగించి వ్యవసాయం చేసే పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి.అందుకే చాలామంది అనారోగ్యాల పాలు అవుతున్నారు.క్రమంగా వ్యవసాయ రంగం తిరిగి సేంద్రియ వ్యవసాయం వైపే దష్టి సారించింది.ఈ సేంద్రియ వ్యవసాయం వల్ల నేల భూసారం పెరగడంతో పాటు అధిక దిగుబడులు రావడం, ఆ పంట ఆహారంగా తినడం వల్ల ఆరోగ్యం బాగుండడం జరుగుతోంది. అందుకే చాలామంది రైతులుసేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని ఆసక్తి చూపిస్తున్నారు.సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తే నేల శక్తి పెరుగుతుంది. నేలలో హ్యూమస్ నిల్వలు పుష్కలంగా పెరిగి పంటకు కావలసిన పోషకాలను అందిస్తుంది. నేలకు నీటిని, పోషకాలను నిలువరించే గుణం పెరుగుతుంది.నేల నీటి నిల్వ సామర్థ్యం కలిగి ఉంటుంది.నేలలో నాణ్యతతో కూడిన ఉత్పాదకత జరుగుతుంది.సేంద్రియ పద్ధతిలో చేసే వ్యవసాయం ప్రకారం.నేలను ఎక్కువ సార్లు దున్న కూడదు.ఎక్కువసార్లు దున్నితే నేల కోతకు గురి కావడంతో పాటు నేలలో సూక్ష్మ జీవులు, ఫ్లనకాల సంఖ్య భారీగా తగ్గి పోతుంది .సేంద్రీయ పద్ధతిలో మిశ్రమ పంటలను సాగు చేయాలి.మిశ్రమ పంటలను సాగు చేయడం వల్ల చీడపీడల బెడద చాలా వరకు తగ్గుతుంది.ప్రతి రెండు లేదా మూడు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి అనేది తప్పనిసరి.వక్ష, జంతువుల ఎరువులను మాత్రమే అధికంగా ఉపయోగించాలి. అంటే పచ్చిరొట్ట పైర్లు, పశువుల ఎరువు కు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.పంట పొలంలో మొక్కల మధ్య, మొక్కల వరుసల మధ్య సూర్యరశ్మి, గాలి బాగా తగిలే విధంగా ఉంటే అనవసర పిచికారి మందులు ఉపయోగించాల్సినవసరం లేదు



# అంతా యాంత్రిక వ్యవసాయమే.!

**అదునిక పరిజ్ఞానంలో అంత రసాయనికాలే...**
**రసాయనాలతో విషపూరితమవుతున్న పంట దినుసులు**
**యంత్రాలతో అంతరిస్తున్న పశు సంపద**

**నవతెలంగాణ-బెజ్జంకి**

కాడెద్దులు వ్యవసాయంలో రైతుకు తోడు..మెడలో గంట.. మూతికి రంగురంగుల తాళ్లతో అలంకరించిన ముకుతాడు..ముక్కు చిలుమ..తొణికిసలాడుతున్న ఊపురం, మోకాళ్లను తాకుతూ అందాన్నిస్తున్న గంగడోలు.. ఇంటికే అది ఎంతో అందం.ఎవరైనా బాగా పని చేస్తే 'ఎద్దులా చేస్తాడు' అన్న నానుడికీ నిలువెత్తు నిదర్శణం ఎద్దు.వ్యవసాయంలో రైతుకు అంతతోడుగా ఉండేది ఎద్దు.ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎద్దుల పాత్ర శూన్యమైపోతోంది.తక్కువ కాలంలో తక్కువ వ్యయంతో ఎక్కువ పని చేసే యంత్రాలు ఇందుకు కారణమవుతున్నాయి.పూర్వం ఎద్దులు,పాడి పశువులు,పాడి గేదెలు రైతు జీవనంలో భాగంగా ఉండేవి. రైతులు తమ పిల్లలతో పాటే వాటిని ఆదరించే వారు.మనుషులతో పాటే ఉన్న ఎద్దుల పట్ల ప్రేమానుబంధాలను పంచుకునే వారు.పండుగలు,పబ్బాల సందర్భంగా వాటిని అలంకరించి ప్రత్యేక వంటలు వడ్డించే వారు. ఇప్పుడు ఎద్దులను పోషించలేక రైతులు కబేళాలకు తరలిస్తున్నారు.యాసంగి,వానాకాలం పంటల సాగు ప్రారంభం కాగానే వరుసలు తీరి నాగళ్లు దున్నుతుంటే చిన్నపాటి రైతన్న నుంచి మోతుబారి రైతు వరకు మీసాలు మెలేసే రోజులు పోయాయి. ఏటికేడు ఎద్దుల సంఖ్య తగ్గిపోతోంది.అక్కడక్కడా రైతులు ఎద్దులును వ్యవసాయంలో వాడుతున్నారు.అవి కూడా ఇక ముందు కనిపించకపోవచ్చు.

### వ్యవసాయ సాగులో ఎద్దుపాత్ర ఎంతో కీలకమైంది



వ్యవసాయంలో ఎద్దుపాత్ర ఎంతో కీలకమైంది. మానవుడు వ్యవసాయసాగు ఆరంభించినప్పటి నుంచి ఎద్దులదే ప్రధాన పాత్ర.వ్యవసాయంలోనే కాదు అన్నదాతల నిత్య జీవితంలోనూ చేదోడు వాదోడుగా ఉంటూ ఒంటరితనం లేకుండా చేసేవి.ప్రేమతో తమ పిల్లల పేర్లు పెట్టుకున్నట్లుగానే పెంచుకునే ఎద్దులకు కూడా అర్జున,రామ,బీమా, సహదేవ,సకుల,లక్ష్మణ,ఇంద్ర,చంద్ర,మంగ తదితర పేర్లతో పిలుచుకునే వారు.పుట్టిన నాలుగైదు సంవత్సరాలకే నాగళ్లు దున్నడం,గుంటుకలు, మోటలు కొట్టడం రైతన్నలు నేర్పించేవారు. వర్షాకాలానికి ముందు భూములను చదును చేసేందుకు ఎద్దులు గుంటకల నుంచి విత్తనాలు వేసేవరకు దున్నడం, మొలకెత్తిన విత్తనాలకు దంతెలు కొట్టడం,గుంటుకలు కొట్టడం,పంటలు పండిన తరువాత ధాన్యాన్ని కంకుల నుంచి తీసేందుకు బంతులు కట్టడం,వచ్చిన ధాన్యాన్ని కళాల నుంచి ఇళ్లకు చేర్చేందుకు బండ్లను తీసుకెళ్లడంలోనూ,కుటుంబానికి కావాల్సిన ధాన్యాన్ని దాచుకుని మిగిలిన ధాన్యాన్ని మార్కెట్లకు తీసుకెళ్లడంలోనూ రైతన్నలకు ఎద్దులే ఆధారంగా ఉండేవి.

### ప్రేమానురాగాల్లోనూ నమ్మిన బంట్లు..

మనుషులకు మనుషులు పంచే ప్రేమానురాగాల కన్నా ఎద్దులు పంచే ప్రేమ వెలకట్టలేనిది.తన యజమాని అడుగుల చప్పుడు, నోటి శబ్దం, వినగానే ఎక్కడున్నా దగ్గరకు చేరుకుని తన నాలుకతో యజమానిని నాకడం, వగలు వగలు పోవడం చేస్తుంది. కొన్ని సందర్భాల్లో పేరుపెట్టి కోపగించకోగానే తాను కోప్పడకుండా యజమాని చెప్పినట్లుగానే నడుచుకుంటుంది.కొన్ని ఎద్దులు ముల్లుకర్ర, చెర్లకోల ఉపయోగిస్తే తప్ప పని చేయవు. రైతన్న కుటుంబానికి చెందిన పిల్లలు,పెద్దలతోనూ ఆప్యాయంగా మెలుగుతూ కుటుంబాల్లో తాము సభ్యులమే అన్న భావాన్ని కలిగించేవి.పండగలు, పబ్బాల్లో రైతన్నలు సైతం తమ ఎద్దులకు అత్యం ప్రాధాన్యతను ఇచ్చే వారు.పండుగల సందర్భంగా వాటి కొమ్ములకు రంగులు రుద్ది, నదుట సిరిమరకలు వేసి,మెడలో గంటలు కట్టి,కాళ్లకు గల్‌గల్‌మనే గజ్జలు కట్టి బండ్లను సైతం రంగురంగుల కాగితాలు, మామిడాకుల తోరణాలతో అలంకరించి బండ్లకు కట్టేవారు.

### యంత్రాల ప్రవేశం.. అంతరిస్తున్న పశుసంపద..

పదేళ్ల వరకు వ్యవసాయంలో ఎద్దులదే ప్రధానపాత్ర. కరువులు, పెరుగుతున్న పశుగ్రాసం ధరలు ప్రభావం చూపిన యంత్రాల ప్రవేశించాయి.ప్రత్యుత్పత్తిలోనూ కృత్రిమ పద్ధతులను పశుసంవర్ధక శాఖాధికారులు అవలంభిస్తుండడంతో ప్రతి సంవత్సరం ఎద్దుల సంఖ్య తరిగిపోతోంది.అప్పట్లో ప్రతి ఇంటికి కనీసం రెండు ఎద్దులు ఉండేవి.ప్రతి గ్రామంలో ఎద్దులు,మిగతా పశువులతో గ్రామాలన్ని సందడి సందడిగా ఉండేవి.కాని మారుతున్న పరిస్థితుల కారణంగా మిగతా పశువుల సంఖ్య అటుంచితే ఎద్దుల సంఖ్య పూర్తిగా తగ్గిపోతోంది.ఎద్దులను పోషించలేక,ఖర్చులను భరించలేక రైతులు కళేబేరాలకు తరలిస్తున్నారు.ఇక వ్యవసాయం కన్నా పాడిపైనే ప్రత్యేక శ్రద్ధ చూపుతుండడంతో పాడి ఆవుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.

## రైతులకిచ్చిన హామీలు అమలు .....

తక్షణమే వ్యవసాయ రంగానికి తగిన నిధులను కేటాయించాలి డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలుచేసి రైతాంగానికి గిట్టుబాటు ధరలు ఇవ్వాలి రైతాంగం నుంచి వలసలు నివారించాలి తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి ప్రతి అరగంటకూ ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షా 67 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో 60శాతం మంది కౌలు రైతులేనని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులను గుర్తిస్తామని, పంట బీమా ఇస్తామని వాగ్దానం చేసి వాటిని అమలు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్లో గత ప్రభుత్వం కౌలుదారులను గుర్తించి కార్డులు ఇచ్చి ఎకరాకు రూ.7500 ఖాతాల్లో జమ చేసిందన్నారు.కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ,రుణాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల రుణ పంట రుణాలు మాఫీ కావాలని పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారు రుణాలు మాఫీ గాక కొత్త రుణాలు రైతాంగానికి అందకపోవడం వలన ప్రైవేటు వడ్డీ వ్యాపారం ఆచరించాల్సిన పరిస్థితి వస్తోంది ప్రభుత్వం కీళ్ల ఫైనాన్స్ ద్వారా రుణ పరిమితిని పెంచి రైతులకు పంట రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి సంగారెడ్డి జిల్లా లో కౌలు రైతుల రోజురోజుకూ పెరుగుతున్న జరుగుతుందని అన్నారు. వారి సమస్యలను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన బీజేపీకి ఎన్నికల్లో తగిన బుద్ధి. చెప్పారన్నారు. రైతాంగ పోరాటాలు జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల్లో బీజేపీకి ఎదురు దెబ్బ తగిలిందని, 20 శాతం ఓట్లను కోల్పోయిందని చెప్పారు. ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని న్యాయమైన హక్కుల సాధన కోసం కౌలు రైతులు సంఘటితంగా పోరాడి హక్కులను సాధించాలని పిలుపునిచ్చారు.



## ఉల్లి సాగు విధానం ..

లేదా 3 గ్రాముల తైరంతో విత్తన శుద్ధి చేసుకొని విత్తుకోవాలి. విత్తనశుద్ధి చెయ్యడం వల్ల నారు కుళ్ళు తెగులు మరియు నేల నుండి ఆశించే తెగుళ్ళను కొంతవరకు నివారించవచ్చు.

### నెల తయారి

ఉల్లి పంట వెయ్యడానికి ఎంచుకున్న భూమిని నేల వదులుగా అయ్యే వరకు దమ్ము చేసుకోవాలి. చివరి దుక్కి అయిపోయాక భూమిని చిన్న, చిన్న మడులుగా విభజించుకోవాలి. నీరు పారిస్తు న్నపుడు నీరు నిల్వ ఉండకుండా నాలుగు మూలాలు సమానంగా ఉండేలా మడులను తయారు చేసుకోవాలి. ఈ పంటకు అనువైన నేలలు నల్లరేగడి, ఎర్ర నేలలు, చౌక నేలలు అనువైనవి. పనికిరాని నేలలు చౌడు నేలలు, ఇసుక నేలలు, క్షారత్వం ఎక్కువ ఉన్న నెలల్లో వేస్తె దిగుబడి తక్కువగా ఉంటుంది.

### నాటుకునే విధానం

ఉల్లినారు నాటుకోవడానికి రెండు పద్ధతులు అనువైన మొదటిది చిన్న, చిన్న మడులలో నాటుకునే పద్ధతి ఇది నీటి పారుకం ద్వారా పండించడానికి అనువుగా ఉంటుంది. రెండవది ఎత్తు బెడ్ల పద్ధతి ఇది డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పండించడానికి అనువుగా ఉంటుంది. మొక్కలని నాటుకునే ముందు వేర్లను 1 శాతం బార్డో కలిపినా మిశ్రమంలో ముంచి నటుకోవడం వల్ల నారు కుళ్ళు తెగులును నివారించవచ్చు. మొక్క మొక్కకి మధ్య దూరం 10 సెంటి మీటర్లు, సాలుల మధ్య దూరం 30 సెంటి మీటర్ల దూరం ఉండేలా చూసుకోవాలి. మొక్కలు నాటుకున్న 2 రోజులలోపు కలుపు నివారణ కోసం పెండిమిదలిన్ లేదా కలుపు నివారణ రసాయనాలను పిచికారి చేసుకోవాలి.

### కలుపు నివారణ

మొక్కలు నాటిన 24 నుండి 48 గంటల మధ్య ఒక్క ఎకరానికి 1.25 లీటర్ల పెండిమితలిన్ (లేదా) అలాక్లోర్ 1.2 లీటర్ల రసాయనాన్ని ఇసుకలో కలుపుకొని తేమ గల నేల మీద చల్లుకోవాలి. కానీ పిచికారి చెయ్యకూడదు పిచికారి చెయ్యడం వల్ల నాటిన మొక్కలుపై ఈ రసాయనం పడి ప్రమాదానికి గురి అవ్వడం జరుగుతుంది. పంట ఎదుగుతున్న సమయంలో వచ్చిన కలుపును సంప్రదాయ పద్ధతిలో కూలీల సహాయంతో తొలగించడం మంచిది. నాటువేసిన 40 రోజులలో వరకు కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి.

### తెగుళ్లు

ఉల్లి పంటలో సాధరణంగా తెగులుళ్ళ బెరద వేరే పంటలతో పోలిస్తే తక్కువగానే ఉంటుంది.

#### పెనుబంక

పెనుబంక తెగులు సోకినా మొక్క యొక్క రసాన్ని పీల్చడం వల్ల మొక్క యొక్క ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. ఈ తెగులు ఒక్క మొక్క నుండి మరో మొక్కకి వ్యాప్తి చెందుతుంది. నివారణ చర్యలు తెగులు సోకినా వెంటనే తీసుకోవాలి లేనిచో పంట దిగుబడిపై ప్రభావం చూపుతుంది.

# టర్మినేటెడ్ సీడ్స్

వ్యాధినిరోధకత నెపంతో
దేశీవంగడాల్లోకి
బిటి జన్యువుల్ని
చొప్పించినంత తెలివిగా
మేధావులమెదళ్ళలోకిజి
చెదపురుగుల్ని ప్రవేశపెడతారు

కర్రనునమిలేసినంత తేలికగా
బుర్రల్ని తొలిచేసి
విద్వేషపు విషరసాయనాలతో
ఖాళీలను పూరిస్తూ...
కాలాన్నిమలుపుతిప్పుతున్నట్టుజి
కనికట్టునుప్రదర్శిస్తారుజి

వేర్లని దిగనివ్వరు
కాండాల్ని ఎదగనివ్వరు
పువ్వులనుచెరబట్టిజి
పుప్పొడినిరాలబెట్టిజి
వాహకాలరాకపోకల్నినిషేధించి
అక్రమ పరాగసంపర్కంలో
కుక్కమూతిపిందెల్నిసృష్టిస్తారు

ప్రశ్నలకొడవళ్ళనుజి
సంధించాల్సినపిడికిల్లు
తమమూలాలనుజి
తామే పెకిలించుకుంటూ

తిరుగుబాటుజెండాలను
రెపరెపలాడించాల్సినకొమ్మలు
తమ ఆకుల్నితామేనాకేసుకుంటూ
తీరంతాకిన అలల్లా
కలాలు తలలుబాదుకుంటాయి

శుష్కించినదేహంతో
అంగాంగం చిట్లిపోయి
రసిగారుతున్నజి
గాయాలను..నాక్కుంటూ..

కన్నీళ్ళనుమింగడంవల్లో
చెమటచుక్కల్ని తాగడంవల్లో
జీవపరిణామం సంభవించిందని
వల్లెవేయించడం మినహా
ఇప్పటికిప్పుడు
శాస్త్రం చేయగలిగిందేమీలేనట్టే...



- కొండి మల్లారెడ్డి









# కరుణించని వరుణుడు...

రైతులకు మేలు జరుగుతుంది కాబట్టి రైతులకు తీవ్రం నష్టం వాటిల్లుతుంది. గత సంవత్సరం జూలైలో ఈ ఇప్పటివరకు 95% వరి నాట్లు వేశారు. ఈ ఏడాది వర్ష భావం లేకపోవడంతో 30% కూడా రైతులు నాటు వేయలేదు. చాలామంది రైతులు నారు పూసుకొని నాటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ పొలం దున్నేందుకు నీరు లేక ముందుకు రావడం లేదు వరి నాట్లు వేసేందుకు సరైన నీళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడిచిన 15 రోజులు భారీ వర్షాలు వరద వారే వానలు లేక పోవడం రైతుల్లో ఆందోళన కలిగిస్తుంది. రోజు సాయంత్రం మబ్బు చేసి చినుకుల్లాగా వచ్చి పోవడం తప్ప వర్షం కురవడం లేదు. వర్షాలు లేక రైతులు నాటు వేసేందుకు ముందుకు రావడం లేదు . ఇది ఏమైనా వర్షుడు కరుణిస్తే తప్ప రైతుల్లో ఆనందం కనబడే పరిస్థితి నెలకొంది.

## మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జి

**నవతెలంగాణ-కొముురవెల్లి**



కొమురవెల్లి మల్లికార్జున స్వామిని హైకోర్టు జడ్జి ఎన్వి శ్రవణ్ కుమార్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి. శ్రీనివాస్, హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ , చేర్యాల సీఐ శ్రీను, ఎస్సై రాజు గౌడ్ ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస రావు సేవలు అభినందనీయం

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు**

**నవ తెలంగాణ-సిద్దిపేట**




శ్రీనివాసరావు సేవలు అభినందనీయ మని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. శ్రీనివాసరావు ఎమ్మార్వో పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆయనను సన్మానించి, మాట్లాడారు. దాదాపు 20 సంవత్సరాలకు పైగా సిద్దిపేటకు వివిధ స్థాయిల్లో సేవలందించారన్నారు. పేద ప్రజలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎమ్మెల్యేగా తాను ఫోన్ చేసినా ఎంతో ప్రేమగా మాట్లాడే వ్యక్తి అని అన్నారు. మీరు రిటైర్ అయినా ప్రజల కోసం మీ సేవలు కొనసాగించాలని శ్రీనివాస్‌రావును కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగు రైతులపై భారం!



- విత్తనాలు, ఎరువుల ధరలకు రెక్కలు
- సాగుపై పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం
- రైతులకు సకాలంలో అందని పంట రుణాలు
- పెరిగిన పెట్టుబడి ఖర్చులు
- రైతుబంధు రాక ప్రైవేటు అప్పులు చేస్తున్న రైతులు

**నవతెలంగాణ-ఝరాసంగం**

వానాకాలం ఖరీఫ్ పంటల సీజన్ ప్రారంభమై నెల రోజులు గడవడంతో రైతులు విత్తుకున్న పొలాలల్లో కలుపులు తీయడం, మొలకలకు పిచికారి మందులు వాడడం వంటి పనులలో రైతన్నలు నిమగ్నమయ్యారు. అందుకు రైతన్నలు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల కొనుగోలుకు, పెట్టుబడి కోసం వెతుకులాట కొనసాగుతోంది. గత మూడు సంవత్సరాలుగా ఊరిస్తున్న రుణమాఫీ అమలు కాకపోవడంతో రైతులు బ్యాంకుల వద్దకు వెళ్లే పరిస్థితి కనబడడం లేదు. రుణాలు చెల్లించకపోవడంతో వ్యవసాయ పంటలను అమ్మగా వచ్చిన నగదును బ్యాంకర్లు పాత అప్పులు కింద జమ చేసుకుంటున్నారు. మరోపక్క పాత అప్పులను తిరిగి చెల్లించిన కొత్త అప్పుల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు అప్పు కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంటుంది. మండలంలో దాదాపు 40 వేల ఎకరాల్లో వానాకాలం ఖరీఫ్ పంటలు సాగు కానున్నాయి. అదికాక సంవత్సరం వాతావరణ పరిస్థితులు అనుకూలించక కలుపు మొక్కలు ఏపుగా పెరగడం చీడపీడలతో దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. పత్తి, మిర్చి పంటకు తగిన గిట్టుబాటు ధర ఉన్నప్పటికీ దిగుబడి పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారయింది. అంతేకాకుండా ఈ సంవత్సరం పత్తి సాగు మండల వ్యాప్తంగా ఘనంగా పెరిగే అవకాశం ఉందని, దాదాపు 30 వేల ఎకరాల్లో ఈ పంట సాగు కానుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. అందుకు ముందస్తుగానే పంట నమోదు కార్యక్రమాలను నిర్వహించి క్లస్టర్ల వారిగా పంటలను ఆన్లైన్లో వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేస్తున్నారు.

### పెరిగిన పెట్టుబడి ఖర్చు...

ఈ ఏడాది గత సంవత్సరం కంటే పెట్టుబడి ఖర్చులు సుమారు 30 శాతం పెరగనున్నాయి. గత సంవత్సరం రూ. 750 ఉన్న పత్తి గింజల ప్యాకెట్ ధర ఈ ఏడాది 830 కి ఎగబాకింది. అలాగే సోయా విత్తనాలు ప్రైవేట్ మార్కెట్ లో నాలుగు వేలు విక్రయిస్తున్నారు. ఇదే కోవలో మిర్చి మొక్కజొన్న కంది విత్తనాలు ధరలు కూడా పెరిగాయి. గత ఏడాదితో పోలిస్తే పురుగుమందుల ధరలు 40 శాతం మేర పెరిగాయి. దీంతో ఎకరానికి దాదాపు మూడు వేల వరకు పెట్టుబడి ఖర్చు పెరగనుందని రైతులు వాపోతున్నారు.

### పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పైకి..

వ్యవసాయ పంటల సాగు పెట్టుబడులపై పెట్రోల్ డీజిల్ ధరల ప్రభావం విపరీతంగా చూపుతోంది. పెట్రోల్, డీజిల్ ధర లీటర్ రూ. 110 వరకు పెరగడంతో ట్రాక్టర్ల కిరాయి ధరలు విపరీతంగా పెంచేశారు. గత సంవత్సరం పల్టీ నాగాళ్లు వేయడానికి ఎకరానికి రూ. 1400 నుండి రూ. 1600 వరకు ఉండగా, ఈ ఏడాది ట్రాక్టర్ యజమానులు ఏకంగా రూ. 2000 నుంచి 2,600 వరకు పెంచారు. ఒక ఎకరం దుక్కిదున్నితే 3 వేయిల వరకు తీసుకుంటున్నారు. పత్తి విత్తనాలు విత్తనాలు, ఎరువులు, గీతలకు గీయడానికి కిరాయి రేట్లు సైతం విపరీతంగా పెంచేశారు.

### కూలీల కొరత..ధరలు పెంచాలని డిమాండ్..

పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది నుంచే ధరలు పెంచాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాలలో గత ఏడాది మహిళ కూలీలకు రోజుకు 200 నుంచి 250వరకు చెల్లించగా ఈ ఏడాది 400 నుంచి 500 వరకు ఇవ్వాలని అడుగుతున్నారు. ఇక పురుషులకు గతేడాది 400 నుంచి 500 వరకు ఉండగా, ప్రస్తుతం 700 వరకూ డిమాండ్ చేస్తున్నారు. ఇలా ప్రతి ఒక్క ధర పెరగడంతో రైతులపై తీవ్ర ప్రభావం పడనుంది మొత్తంగా చూస్తే గత ఏడాది కంటే దాదాపు 15 వేయిల వరకు పెట్టుబడి ఖర్చు అధికంగా ఉందని రైతులు ఆయా గ్రామాలలో చర్చించుకుంటున్నారు.



ఎరువుల విషయానికి వస్తే ఒక యూరియా తప్ప మిగతా కాంప్లెక్స్ ఎరువుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. కాంప్లెక్స్ ఎరువులలో మాత్రమే కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇస్తోంది. మిగతా వాటి ధరలు భారీగా పెరిగాయి. డి ఎ పి రూ. 13 వందలకు ఉండగా, ప్రస్తుతం గోదావరి,స్పిక్ డి ఎ పి రూ. 1550 పెరిగింది. పెరిగిన ఎరువుల ధరలతో ఎకరానికి అదనంగా మరో రూ 2 వేయిల వరకు పెట్టుబడి ఖర్చులు పెరగనున్నాయి.

### ఎరువుల ధరలు పెరిగాయి

**మాణిక్ యాదవ్, యువరైతు ప్యారవరం**



ఐదు ఎకరాలలో పత్తి పంటను సాగు చేస్తున్నాను. పెట్టుబడి ఖర్చులు గత రెండు సంవత్సరాల కంటే అధికంగా పెరిగాయి. స్వామినాథన్ కమిషన్ ప్రకారం పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. గత ఏడాది కంటే ఈ ఏడాది విత్తనాలతో పాటు ఎరువుల ధరలు అందనంతగా మరింత ఎత్తుకు పెరిగాయి. వీటితో పాటు పురుగుల మందుల ధరలు మరింత ఆధారంగా రేట్లు పెంచి అమ్ముతున్నారు. గత ఏడాది పత్తి 475 గ్రామ్ ప్యాకెట్ ధర 650 ఉండేది ప్రస్తుతం అదే ప్యాకెట్ ధర రూ. 830 ఎంఆర్పి అమ్ముతున్నారు. పురుగుల మందుల ధరలు కూడా 300 నుంచి 500 వరకు పెరిగాయి.

### పెట్టుబడి ఖర్చులు రెట్టింపు

**ఐగ్గీ సంగన్న, కంబాలపల్లి రైతు**



గత ఏడాది కంటే ఈ ఏడాది వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు మరింత పెరిగాయి. డీజిల్ ధరలు పెరగడంతో ట్రాక్టర్ల కిరాయి రెట్టింపయింది. అన్ని రకాల సరుకులు ధరలు పెరగడంతో కూలీలు కూడా గత ఏడాది కంటే కూలీ డబ్బులు ఎక్కువ ఇవ్వాలని అడుగుతున్నారు. మరోపక్క రైతుబంధు డబ్బులు రాక ఖరీఫ్ సాగు పెట్టుబడికి ప్రైవేటు అప్పులు చేయాల్సి వస్తోంది.

## మూడవ రోజు రైతుల రిలే నిరాహార దీక్ష

- రైతులకు సంఘీభావం తెలిపిన సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

**నవతెలంగాణ-నర్సాపూర్**




కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణం చేపట్టొద్దంటూ నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం మూడో రోజుకు చేరింది. ఈ దీక్ష శిబిరాన్ని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు సందర్శించి దీక్ష చేస్తున్న రైతులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో గ్రామసభలు పెట్టకుండా రైతులకు చెందిన భూములను సర్వే చేస్తూ రైతులను భయభ్రాంతులకు గురి చేయాడం సరికాదన్నారు. గ్రామ సభలు పెట్టి రైతులను ఒప్పించిన తర్వాతనే సర్వే చేయాలన్నారు. గ్రామసభలు పెట్టేవరకు భూసేకరణ ఆపాలని లేకుంటే రైతులతో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయనే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు నర్సింహారెడ్డి, మహేష్ గౌడ్, కిష్టా గౌడ్, యాద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథుని యాత్రలో మెరీడియన్ విద్యార్థులు



**నవ తెలంగాణ - సిద్దిపేట**

హరే కృష్ణ సత్సంగం వారు నిర్వహించిన శ్రీ శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో భాగంగా స్థానిక సిద్దిపేటలోని మెరీడియన్ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యం సిద్దిపేట పట్టణ ప్రజలను చాలా అలరించింది. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన జగన్నాథుని యాత్ర గాంధీ చౌక్, సుభాష్ రోడ్, విక్టరీ థియేటర్ మీదుగా ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పూరి జగన్నాధునికి సంబంధించిన చారిత్రక అంశాలతో కూడిన, దైవ సంబంధమైన పాటలతో, నృత్యాలతో అలరించారు. జగన్నాథుని పాటలకు సంబంధించి విద్యార్థులు చేసిన కోలాటం, దాండియా సిద్దిపేట ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో మెరీడియన్ పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## సీపీఎం నుంచి తాటికొండ రవి బహిష్కరణ

**నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్**



సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు తాటికొండ రవిని సీపీఐ(ఎం) నుంచి బహిష్కరిస్తున్నట్లు సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. తాటికొండ రవి గత కొంత కాలం నుంచి పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా, పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తున్నాడని తెలిపారు. సీపీఐ(ఎం) పార్టీకి తాటికొండ రవికి ఇక నుంచి ఎలాంటి సంబంధం లేదని, దీనిని పార్టీ శ్రేణులు గమనించాలన్నారు. సీపీఐ(ఎం) విధానాలకు, క్రమశిక్షణకు భిన్నంగా వ్యవహరించే వారెవరైనా పార్టీ క్రమశిక్షణ చర్యలకు గురికాక తప్పదన్నారు.

## ప్రజలందరిని చల్లగా చూడు ఎల్లమ్మ తల్లి

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్**



చరిత్ర, మహిమ కలిగిన ఎల్లమ్మ తల్లి హుస్నాబాద్ ప్రాంత రైతులను ప్రజలను చల్లంగా, క్షేమంగా చూడాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పున్నం ప్రభాకర్ కోరారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్లమ్మ తల్లి బోనాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. రాబోయే కాలంలో అందరూ బాగుండాలని, వర్షాలు సమృద్ధిగా పడాలని ఎల్లమ్మ తల్లిని మొక్కుకున్నారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ చేసుకునే ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ గొప్పదన్నారు.

## అమ్మ దయతో అన్నింటా శుభం జరగాలి

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**నవ తెలంగాణ - సిద్దిపేట**



సిద్దిపేట హౌసింగ్ బోర్డు కాలనీలో మూడు రోజుల పాటు ఘనంగా ప్రతిష్ట మహోత్సవాలు జరుపుకొని నేడు భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ పోచమ్మ అమ్మవారిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలాని, అందరికి శుభం చేకూరాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ నిర్వహకులు హరీష్ రావుని సన్మానం చేసి, ఆశీర్వదించారు.

## గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర చైర్మన్‌కు శుభాకాంక్షలు

**నవతెలంగాణ-చేర్యాల**



తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకించిన డాక్టర్ రియాజ్‌ను హైదరాబాద్‌లోని రాష్ట్ర గ్రంథాలయ కార్యాలయంలో చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన కవి, ఉపాధ్యాయుడు, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతి కృష్ణ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిశాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**నవతెలంగాణ - చిన్నకోడూరు :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం లోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ఇబ్రహీంనగర్ లో 9,10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష బోధించుటకు ఎంఏ(ఇంగ్లీష్), బీఇడీ విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మలత ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం పాఠశాల ఫోన్ నెం. 9247667614కి సంప్రదించాలని సూచించారు.

## మల్లన్న దర్శనం చేసుకున్న ఎంపీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

**నవతెలంగాణ - కొముురవెల్లి**



కొమురవెల్లి మల్లన్నను రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ప్రసాదాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్పటకం లక్ష్మారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు, సార్ల లింగం, గుండా చంద్రం, జనగాం శ్రీకాంత్, మల్లం బాలయ్య, స్వాములపల్లి రమేష్, చెరుకు రమణారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, దొడ్ల విష్ణుమూర్తి,ఏర్పుల రాజు, చింతల రమేష్, పుట్ట రమేష్, ముత్యం కరుణాకర్, ముత్యం శేఖర్, బొచ్చు ఎల్లయ్య, మల్లం చందు, వీరేశం, యేనిశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సాయం

**నవతెలంగాణ-అక్కన్నపేట**



అక్కన్నపేట మండలం పంతులు తండా గ్రామపంచాయతీ పరిధిలోని హింసింగ్ తండాలో ఈ మధ్యకాలంలో కరెంట్ షాక్ తగిలి భూక్య శివలాల్ అనే రైతు మృతి చెందారు. దీంతో శివ లాల్ పెద్ద కుమారుడి పదో తరగతి స్నేహితులు ఆదివారం రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009-2010 బ్యాచ్ కు చెందిన మా స్నేహితుల కుటుంబాల్లో ఎవరికి ఏం ఆపద వచ్చినా మేము ముందుండి ఆదుకుంటామని అన్నారు.

## కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న బెండ

**నవతెలంగాణ- గజ్వేల్**



మాజీ సీఎం, గజ్వేల్ శాసనసభ్యులు కేసీఆర్ ఆశీర్వాదంను గజ్వేల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు జన్మదిన సందర్భంగా మర్కుకు మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి ఆదివారం వెళ్లి తీసుకున్నారు.కేసీఆర్ చేతుల మీదుగా మధుకు శాలువా కప్పి సన్మానించారు. నిండు నూరేళ్లు జీవించి ఉన్నంత శిఖరాలకు ఎదగాలని కేసీఆర్ ఆశీర్వదించారు. అంతకుముందు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు చేతుల మీదుగా జన్మదినం జరుపుకున్న బెండ మధు, మాజీ సర్పంచ్ చంద్రమోహన్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. కేకు కట్ చేసి సీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాస శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అమరావతి, మాజీ జెడ్పీటీసీ పంగ మల్లేశం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి, నూనె కుమార్ యాదవ్, రవీందర్రావు, కృష్ణ, సురేష్, రమేష్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగట్లో సరుకులుగా ఎమ్మెల్యేల కొనుగోలు

- ఇది రాహుల్ గాంధీ నేర్పిన విద్యనా
- సీఎంపై మండిపడ్డ ఎంపీ రఘునందన్‌రావు

**నవతెలంగాణ-గజ్వేల్**



తెలంగాణ శాసనసభకు ఎన్నికైన ఎమ్మెల్యేలను అంగట్లో సరుకులుగా సీఎం రేవంత్ రెడ్డి కొనుగోలు చేస్తున్నారని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు విమర్శించారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో జరిగిన మహంకాళి అమ్మ బోనాల సందర్భంగా అమ్మవారిని ఎంపీ రఘునందన్‌రావు దర్శించుకున్నారు. మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా పాలన చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను అంగట్లో సరుకులుగా కొనుగోలు చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని, ఇది సిగ్గుచేటని ఆయన విమర్శించారు. గతంలో కేసీఆర్ చేసిన తప్పే ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. కేసీఆర్ తప్పు చేయడం వల్ల వ్యవసాయ క్షేత్రానికి పరిమితమైనట్లు, మరో నాలుగు సంవత్సరాల తర్వాత మీకు కూడా అదే దుస్థితి వస్తుందన్నారు. శాసనసభ సమావేశాల నాటికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ముగ్గురు మినహా అందరిని పార్టీలో చేర్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారని ఆయన చెప్పారు. ఒకేసారి గంప గుత్తగా చేసుకోవాలని ఆయన సూచించారు. పార్లమెంటులో కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రోజు రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకొని తిరుగుతున్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రికి రాజ్యాంగం విషయాన్ని పక్కన పెట్టి ఎమ్మెల్యే కొనుగోలు గురించి చెబుతున్నట్లు ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నట్లు ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. ఈ విషయంలో స్పీకర్ నోరు విప్పకపోవడం అంతేకాకుండా న్యాయస్థానాలు కూడా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ సిగ్గుమాలిన పాలన చేస్తుందని ప్రజలకు అందించాల్సిన ఆరు గ్యారెంటీలను పక్కకు నెట్టేసి రోజుకు ఆరుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్సీలను సైతం కొనుగోలు చేసిందని ఆయన విమర్శించారు.

మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలు సుఖ సంతోషాలతో పాటు వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని రైతులు ఆర్థికంగా సామాజికంగా బాగుపడాలని మహంకాళీ అమ్మవారిని ఆయన కోరారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మహిళా మణులు బోనాల ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ప్రధానమంత్రి మోడీ సూచించిన విధంగానే హిందువులు తమ ధర్మాన్ని మరవకుండా సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మోడీ నాయకత్వంలో మెదక్ పార్లమెంట్ పరిధి అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీధర్ రావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజీపీని సన్మానించిన కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి



**నవతెలంగాణ-జహీరాబాద్**

జహీరాబాద్ కోర్టు ఏజీపీగా నియమితులైన నాథనాయల్‌ను తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్‌రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డితో కలిసి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నేథనాయల్ మాట్లాడు తూ.. తనకు జహీరాబాద్ ఏజీపీగా కావడానికి సహకరించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహకు, కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డికి, పార్లమెంట్ సీనియర్ నాయ కులు ఉజ్వల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీలు,మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాకూర్ పసక పండగలో మంత్రి రాజనర్సింహా



**నవతెలంగాణ-జోగిపేట**

అందోల్ మండలంలోని డాకూర్ గ్రామంలో ఆదివారం జరిగిన పసుక పండుగలో రాష్ట్ర వైద్యాఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజ నర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఒక్కరి సంక్షేమానికి కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో పాండు, మాజీ డీసీసీబీ ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభరెడ్డి, అక్సాన్పల్లి పీఎస్ఈఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య కౌన్సిలర్ ఎస్.సురేందర్‌గౌడ్, ఆకుల చిట్టిబాబు, గ్రామ నాయకులు మధుసూదన్ రెడ్డి, సంజీవయ్య జగన్‌రెడ్డి, కళాలి రమేష్ గౌడ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## బోనాల పండుగలో పాల్గొన్న గిరిధర్ రెడ్డి

**నవతెలంగాణ-జహీరాబాద్**

మండలంలోని పస్తాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన ఊరడమ్మ తల్లి బోనాల పండుగలో తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు. గ్రామ దేవతలకు మొక్కు చెల్లించి దర్శనం చేసుకున్నారు. అనంతరం పస్తాపూర్ గ్రామ పెద్దలు శుక్లవర్ధన్ రెడ్డి తదితరులు వారిని ఘనంగా సన్మానించారు.



## గంగ్వార్ చౌరస్తాలో మెగా వాహన తనిఖీ

**నవతెలంగాణ-న్యాల్‌కల్**

జహీరాబాద్-బీదర్ రోడ్డు మార్గంలో న్యాల్కల్ మండలంలోని గంగ్వార్ చౌరస్తాలో ఝరాసంగం, రాయికోడ్, హద్నూర్ ఎస్‌లతో కలిసి మెగా వాహన తనిఖీ చేపట్టినట్టు జహీరాబాద్ రూరల్ సీఐ నహిమెద్దీన్ తెలిపారు. 80 వాహనాలు తనిఖీ చేయగా.. డ్రంక్ డ్రైవ్ కేసులు ఆరు నమోదు అయినట్టు చెప్పారు. పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని మూడు బైక్‌లు సీజ్ చేసినట్టు చెప్పారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు రాము నాయుడు, నరేష్, కృష్ణ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



## వర్షాల కోసం పూజలు

**నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్**

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాథోడ్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో వర్షం కోసం కొండాపూర్ సామ్యనాయక్ తాండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయం ఎదుట ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాథోడ్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.. వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వర్షాలు సంవృద్ధిగా పడి.. పాడి పంట బాగుండాలని ఈ పూజలు చేసినట్టు చెప్పారు.

## పండుగలు కలిసికట్టుగా జరపాలి



**నవతెలంగాణ-న్యాల్‌కల్**

మొహరం పీర్ల పండుగను ప్రజలు కలిసిమెలిసి జరపాలని హద్నూర్ ఎస్ఐ రామునాయుడు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఘనంగా ఎల్లమ్మ బోనాలు..

**నవతెలంగాణ-రాయికోడ్**

మండల కేంద్రమైన రాయికోడ్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.డబ్బు చప్పుళ్లు, వాయిదాల మధ్య గ్రామ పురవీధుల గుండా మహిళలు బోనంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేస్తూ.. వర్షాలు పుష్కలంగా కురవాలని, రైతులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఆషాఢమాస బోనాలు

**నవతెలంగాణ-కోహిర్**

మండల కేంద్రంలోని భీం నగర్‌కాలనీలో గల మారెమ్మ, పోచమ్మ అమ్మ వార్లకు ఆదివారం బోనాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్ర మం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాలనీపెద్దలు నర్సింహులు, కిషన్ ప్రకాష్, తిరుమలేష్, ప్రశాంత్,డాక్టర్ సీతారామరాజు, నరేష్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# తాండా రోడ్డుకు మోక్షమెప్పుడు?

- నిధులున్నా.. నిరుపయోగమే
- గిరిజన తండాల రోడ్లపై అధికారుల, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం
- ఇబ్బందులు పడుతున్న మూడు గ్రామాల తండావాసులు
- పట్టించుకోని శాఖ అధికారులు



**నవతెలంగాణ-ఝరాసంగం**

గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో గిరిజన తాండాలను మండల, పట్టణ కేంద్రాలకు కలుపుతూ బీటీరోడ్డు, వాగులపై వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా.. పనులు మాత్రం ముందుకు సాగక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైగా వర్షాకాలం కావడంతో గిరిజన వాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూ అష్టకష్టాలు పడుతున్నారు.

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైన పూర్యనాయక్, టోప్యనాయక్,చంద్ర నాయక్ తండాలను కలుపుతూ భోజ్యా నాయక్ తాండాలో పంచాయితీని ఏర్పాటు చేశారు. ఈ తాండాలను కలుపుతూ కక్కరవాడా గ్రామం నుంచి 3.500 కిలోమీటర్ల పొడవునా బీటీ రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ కింద రూ.2.38 కోట్లు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ మట్టి రోడ్డు పనులు ప్రారంభించి ఏడాది గడిచి పోయినా.. తిరిగి రోడ్డు పనులు చేయకపోవడంతో పూర్య నాయక్, టోప్య నాయక్, చంద్ర నాయక్‌తాండాలకు చెందిన గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం వాగులపై వంతెనలు నిర్మించే పనులు కూడా ప్రారంభించకపోవడంతో మూడు తాండాలకు చెందిన గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతూ.. పట్టణాలకు వెళ్లేందుకు ప్రయాణ భారం తప్పడం లేదని వాపోతున్నారు. అంతేకాకుండా తాండాలకు చెందిన గిరిజనులు మండల కేంద్రానికి రావాలంటే మరో 3 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గర్భవతులు వర్షాకాలంలో వాగులు దాటి తండాకు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడిన సందర్భాలు ఉన్నాయి. ఆసుపత్రులకు వెళ్లి రావడానికి ప్రజలు పడిన బాధలు వర్ణనాతీతం. గ్రామాల్లో చోటా, మోటా నాయకులేమో తమ లీడర్ గొప్ప అంటే మా లీడర్ గొప్ప అని వారి భజనలు చేస్తారు. కానీ ఈ రోడ్డు గురించి మాత్రం పట్టించుకోరని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ గుంతల రోడ్డుపై వాహనాలకు గానీ, ప్రజలకు గానీ ప్రమాదాలకు జరిగితే అప్పుడు ఎక్కడా లేని మానవత్వం బయటకు వస్తుందని.. అదే ముందే జాగ్రత్తగా రోడ్డు వేస్తే ప్రమాదాలు జరగకుండా చూడవచ్చు అనే ఆలోచన మాత్రం రావడం లేదని ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజనుల బాధలను అర్థంచేసుకుని పనులు త్వరగా ప్రారంభించాలని కోరుతున్నారు.

### అధికారులు చొరవ తీసుకోవాలి



ప్రస్తుతం ఉన్న మట్టి రోడ్డు వర్షాకాలం కావడంతో బురదమ యంగా ఏర్పడి ఇబ్బందులు తప్పట్లేదు. నిత్యం వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు, మండల కేంద్రానికి వెళ్లాలంటే అదనంగా మూడు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. అధికారులు చొరవ తీసుకొని బీటీ రోడ్డు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి అందుబాటులోకి తేవాలి.

– వాల్మీకి, తాండా వాసి

### రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి



కక్కర్వాడ నుంచి పూర్య నాయక్, టోప్య నాయక్, చంద్ర నాయక్ తాండాలకు సంబంధించిన 3.500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు పనులను అధికారులు వెంటనే ప్రారంభించాలి. సరైన రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రోడ్డు వేయడానికి నిధులు మంజూరైనా పనులు ముందుకు సాగడం లేదు. నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి. అధికారులు స్పందించి త్వరలో రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలి.

– కిషన్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు

## జాతీయ రహదారులను ఏర్పాటు చేయాలి

- కేంద్రమంత్రులను కలిసిన గంగా జోగినాథ్
- కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ల సానుకూల స్పందన



**నవతెలంగాణ-జోగిపేట**

అందోల్ నియోకవర్గ పరిధి నుంచి వెళ్లే రెండు రోడ్లను జాతీయ రహదారులుగా మార్చాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గంగా జోగినాథ్ విజ్ఞప్తి చేశారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారని జోగినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవలే బీజేపీ అధికార ప్రతినిధి జన్వాడ సంగప్పతో కలిసి కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు అందజేసినట్టు చెప్పారు. నియోజకవర్గం నుంచి వెళ్లే 35.5 కి. మీ. నిండివి గల మెదక్ – బొడ్మట్ పల్లి రహదారి, 44 కిలోమీటర్ల పొడవైన అలాదుర్గం మెటల్‌కుంట రోడ్డులను జాతీయ రహదారులుగా గుర్తించి.. 4 లేన్లుగా అభివృద్ధి పర్చాలని కోరినట్టు చెప్పారు. దాంతో అందోలు నియోజకవర్గంతోపాటు ఉమ్మడి జిల్లాలోని సిద్ధిపేట, మెదక్, దుబ్బాక, నారాయణఖేడ్, నర్సాపూర్ ప్రాంతాల ప్రజలు అటు కర్ణాటకతో పాటు మహారాష్ట్ర వెళ్లేందుకు ఉపయోగపడు తుందన్నారు. తన విజ్ఞప్తికి మంత్రులిద్దరూ సానుకూలంగా స్పందించా రన్నారు. త్వరలోనే కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లి పని పూర్తయ్యేలా ఒప్పిస్తామని హామీనిచ్చారన్నారు. ఈ విషయాన్ని మెదక్ ఎంపీ రఘునందన్‌రావును కలిసి కూడా విన్నవించినట్టు చెప్పారు. ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ, నితిన్ గడ్కరీకి సన్నిహితుడైన బీబీ పాటిల్ సహకారంతో త్వరలోనే ఈ రోడ్ల పనులను సాధిస్తామని జోగినాథ్ తెలిపారు. బండి సంజయ్‌ను కలిపించిన జన్వాడ సంగప్పకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీ సురేష్ షెట్కార్‌కు సన్మానం



**నవతెలంగాణ-జహీరాబాద్**

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన ఎంపీ సురేష్ షెట్కార్‌ను లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో బసవ మండపంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని తవక్కల్ కళ్యాణ మండపంలో జమాతే ఉలేమా- హింద్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ.. అందరి కృషితోనే తాను భారీ విజయం సాధించినట్టు చెప్పారు. అందరి కృషికి రుణపడి ఉంటానన్నారు. పార్టీ సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఎవరైతే కృషి చేస్తారో వారిని ఎల్లవేళలా పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్, కార్పొరేషన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీ డాక్టర్ ఉజ్వల రెడ్డి, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, నాయకులు ఖాజామీయా, లింగ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు రాజు షట్కార్, సుభాష్, సంగ మేశ్వర్, కిరణ్, శేఖర్, అశోక్ అప్పారావు, రంజాన్ వైద్యనాథ్, మంకల్ సుభాష్ గుప్తా, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరసింహులు జీవితం ఆదర్శవంతం



**నవతెలంగాణ-జహీరాబాద్**

పోలీస్ శాఖలో వివిధ రకాల విధులు నిర్వహించి నర్సింలు తనకంటూ ఒక గుర్తింపును సంపాదించారని సహచర మిత్రులు, వివిధ సంఘాల నాయకులు అభినందించారు. జహీరాబాద్ పట్టణంలో టౌన్-2 సబ్ ఇన్‌స్పెక్టర్‌గా, అలాగే వికారాబాద్‌లో విధులు నిర్వహించిన ఎ.నర్సింలు ఉద్యోగ విరమణ, సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీఓ సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ హాజరై మాట్లాడారు. పోలీస్ అధికారులు, కానిస్టేబుళ్లు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని.. జనార్ధన్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వాహణలో నీతి, నిజాయితీగా పనిచేసి.. గౌరంగా ఉద్యోగ విరమణ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ, నరసింహులు, రాజు, చంద్రకాంత్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి 5 ఎకరాలు కేటాయించాలి



**నవతెలంగాణ-సంగారెడ్డి**

సంగారెడ్డి పట్టణంలోని అస్తాబల్ రేణుక ఎల్లమ్మ ఆలయానికి 5 ఎకరాల భూమి కేటాయించాలని బీజేపీ అధికార ప్రతినిధి డా.రాజు గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్‌పాండే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎఫ్ఆర్ఎస్ అస్తాబల్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో డాక్టర్ రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం వనభోజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ ప్రజల్ని సుఖశాంతులతో ఉండేలా చూడాలని, రైతుల పంటలు పుష్కలంగా పండి అన్నదాతలను ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పండుగల పైన హిందువుల పైన కావాలని అనుగదొక్కే ధోరణితోనే అస్తాబల్‌లో వనభోజనాలకు అనుమతిని నిరాకరిస్తున్నదని ఆరోపించారు. ఎంపీ రఘునాథన్ రావు సహకారంతో మళ్ళీ యథావిధిగా వనభోజనాలకు అవకాశం కల్పించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు పోచారం రాములు, పట్టణ అధ్యక్షులు ద్వారక రవి వెంకట, నరసింహారెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యరావు, శ్రీనివాస్ రెడ్డి, మీనా గౌడ్, తేజస్విని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాదారం క్రషర్లు మాకొద్దంటూ జేపీసీ ఏర్పాటు



**నవతెలంగాణ-జిన్నారం**

మండల పరిధిలోని పంచాయతీ గ్రామమైన మాదారం పరిసర గ్రామాలకు పెనుశాపంగా మారిన కంకర క్రషర్లు, క్వారీలు మాకొద్దంటూ మాదారం గ్రామస్తులు మూకుమ్మడిగా తీర్మానించి ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఏళ్ల తరబడిగా విచ్చలవిడి బ్లాస్టింగ్లు, దుమ్ము ధూళితో ఇబ్బందులు, సహజవనరులను ఇష్టారాజ్యంగా కొల్లగొట్టడం, ప్రభుత్వ నిబంధనలు, మైనింగ్ విధివి ధానాలను తుంగలో తొక్కడం లాంటి అంశాలను తీవ్రంగా నిరసిస్తూ ఈ ప్రత్యేక సమావేశాన్ని గ్రామస్తులందరి ఆమోదం మేరకు నిర్వహించినట్టు వారు చెప్పారు. ఈ క్రమంలోనే జేఏసీ కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వెంటనే కంకర క్రషర్లు క్వారీలు నిలిపివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్టు వారు చెప్పారు. మాదారం జేఏసీ అధ్యక్షులుగా విజయ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎల్. ఆరేందర్ గౌడ్, పి. భాస్కర్ యాదవ్, జనరల్ సెక్రెటరీగా టి.రమణ సింగ్, అనిల్ కుమార్, కోశాధికారిగా -ఎల్ మహేందర్ గౌడ్, సిహెచ్ గణేష్, చీఫ్ అడ్వైజర్‌గా మహేష్, బి.వీరేష్ , కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మాదారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, పటాన్ చెరువు జేఏసీ నేత విజయ్ గౌడ్ గణేష్ బృందం, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున ఆలయ స్లాబ్ పనులు ప్రారంభం



**నవతెలంగాణ-జోగిపేట**

జోగిపేటలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం పనుల్లో భాగంగా ఆలయం వద్ద స్లాబ్ నిర్మాణ పనులను అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య ఆదివారం ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారుగా రూ.80 లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఆలయ పునర్నిర్మాణం పనులకు భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు పడిగే సత్యం, లక్ష్మణ్, కురుమ సంఘం సభ్యులు మల్లయ్య, గూడెం లక్ష్మణ్, కృష్ణ, చిందం శ్రీశైలం, కుమాం స్వామి, గొర్లకాడి వెంకటేశం, మల్లేశం, ఊస నాగరాజు, మాసాగోని మల్లేశం, లక్ష్మణ్, జోగినాథ్, అనిల్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్టీ మోకులు అందజేసిన సీఎంకు కృతజ్ఞతలు



**నవతెలంగాణ-సంగారెడ్డి**

కల్లుగీత వృత్తిలో ప్రమాద నివారణకు గీత కార్మికులకు సేఫ్టీ మోకులుపంపిణీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్లుగీత వృత్తిలో ఏడాదికి 500 మందికి పైగా చెట్టుపై నుంచి పడి చనిపోవడం, వికలాంగులవడం జరుగు తున్నదన్నారు. వాటి నివారణకు తగిన చర్యలు తీసుకో వాలని అనేక ఏండ్లుగా ప్రభుత్వాలను కల్లుగీత కార్మిక సంఘం కోరుతున్నదన్నారు. 2022 అక్టోబర్ 21న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా యాద గిరిగుట్టలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం చొరవతో రూపొందించిన సేఫ్టీ మోకు డెమో ఇప్పించడం జరిగిందన్నారు. కల్లుగీత కార్మిక సంఘం చేసిన పలు సూచనలతో రూపుదిద్దుకొన్న సేఫ్టీ మోకులు ఆది వారం లస్కర్ గూడలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించి వాటిని పంపిణీ చేసినందుకు రాష్ట్ర కమిటీ తంపున ధన్యవాదాలు తెలిపారు. అందుకు కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం, మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి, టాడి కార్పొరేషన్ అధికారులకు తదితరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వాటిని రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉచితంగా ఇవ్వాలని కోరారు. ఇప్పటికే చెట్టుపై నుంచి పడి చనిపోయిన వారి కుటుంబాలకు, వికలాంగులకు ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వాలని కోరారు.



**నారాయణఖేడ్‌రూరల్ :** కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులు పంపిణీ చేసినందకు సీఎం రేవంత్‌రెడ్డికి కల్లుగీత కార్మిక సంఘం డివిజన్ కమిటీ తరపున, కేజీ కేఎస్ జిల్లా ఉపాధ్యక్షులుపంజాగౌడ్ కృతజ్ఞతలు తెలిపా రు. అందుకు కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టాడి కార్పొరేషన్ అధికారులకు తదితరులందరికీ ధన్య వాదాలు తెలిపారు. డివిజన్ పరిధిలో గీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మేకులు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే చెట్టుపై నుంచి పడి చనిపోయిన వారి కుటుంబాలకు, వికలాంగులకు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు రాజు గౌడ్, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల కేంద్రంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, గత నాలుగు నెలల నుంచి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, ఆదివారం తన సొంత నిధులతో నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి పారిశుద్ధ కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, మాజీ వార్డు సభ్యులు వంజరికొండలు, పోచ గౌడ్ , సింహం, కమలయ్య లక్ష్మీనారాయణ, వెంకటేష్, కృష్ణ, సీనియర్ నాయకులు రామ గౌడ్, రమేష్, ఖదీర్, త్రినేష్, బలరాం, సందీప్, నవీన్, శ్యామ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ



నవతెలంగాణ-నిజాంపేట

ఉపాధి హామీ పథకంపై సోషల్ ఆడిట్ లో భాగంగా మండల కేంద్రంతో పాటు నందిగామ గ్రామలలో ఆదివారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి గ్రామాలలోని మిని ట్యాంక్ వర్క్, నర్సరీ సిసి రోడ్డు పనులు పరిశీలించి ఉపాధి కూలీలు చేసినటువంటి పనులపై ఇంటింటికి తిరుగుతూ వారి ఉపాధి జాబ్ కార్డులను పరిశీలించామన్నారు. ఈనెల 18న మండల కేంద్రంలో ప్రజావేదిక కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు హాజరై కార్యక్రమాని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు ఆరిఫ్ హుస్సేన్, నర్సింలు, టెక్నికల్ అసిస్టెంట్ శశిరేఖ, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమ లత, సామాజిక తనిఖీ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ పండుగ

**ఆషాడ మాసంలో అన్ని శుభాలే కలుగును**



నవతెలంగాణ-నిజాంపేట

ఆషాడ మాసం పురస్కరించుకొని మండల కేంద్రంలోని బండారి వంశస్థులు ఎల్లమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వాహించారని బైండ్ల నవీన్ చెప్పారు. ఆషాడ మాసంలో దేవతలకు పూజించడం వలన అన్ని శుభాలే జరుగుతాయని, ఎల్లమ్మ పండగ చేయడం కూడా శుభాలు జరుగుతాయన్నారు. అందులో భాగంగానే మల్కా చెరువులోని నీటిలో తెప్పోత్సవం నిర్వాహించారు. ఎల్లమ్మ పండగ చేయడం కోసం హైదరాబాదు నుంచి వచ్చి రెండు రోజులుగా ఎల్లమ్మ పండుగను చేశారు. వారి కుటుంబ సభ్యులందరికీ శుభాలు కలగాలని ఎల్లమ్మ తల్లిని కోరుకుంటునమన్నారు. ఈ కార్యక్రమంలో మణెమ్మ, శ్రీకాంత్, మహేందర్, ప్రమీల, ఎల్ల స్వామి, తిరుమలయ్యా, సాయిలు, చిన్న రాములు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్‌లో 92-93 బ్యాచ్‌కి చెందిన 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నాడు ఘనంగా చేసుకోన్నారు. ఉపాధ్యా యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఆనాడు చదువులు నేర్పిన గురువులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో అంటూ విద్యార్థులు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలయ్య, మల్లయ్య జనార్ధన్ రెడ్డి, సత్యానందం, విద్యార్థులు సిపి. ప్రశాంత్ రెడ్డి, ఎండి ఇక్బాల్, బి నరేష్, వి బాలకృష్ణ, కె రాజేందర్, శివకుమార్, సిహెచ్ నరేందర్, ఏం రాజు, బి తిరుమలి, అనిల్ కుమార్, మంజుల, మాధవి, ఉమారాణి, రేణుక, పద్మ, హేమలత, పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంపై నేతలు దృష్టి పెట్టండి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ వచ్చిన సందర్భంగా పలువురు నాయకులకు కార్యకర్తలు కలిసి బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తో పాటు నియోజ కవర్గంలోని అన్ని మం డలాల్లో పార్టీ బలో పేతంపై దృష్టి పెటా ్టలన్నారు. ఈ కా ర్యక్రమంలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, నాయకులు మరికంటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 93వ ఆషాడి ఉత్సవాలకు ఆహ్వానం



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలసి ఆశ్రమ నిర్వహకులు ఆశాడి ఉత్సవాల హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధపతి శర్మ, తదితరులున్నారు.

## వార్డు కార్యాలయం ఏర్పాటు అభినందనీయం

**ఎమ్మెల్యే హరీశ్ రావు**



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రజలకు అందుబాటులో వుండి వారి సమస్యల పరిష్కారం కోసం వార్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం స్థానిక 33వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ తస్లీమ్ బేగం అబ్దుల్ మొయిజ్ తో కలిసి వార్డు కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారం భించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డులో ప్రజలకు ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకురావడానికి, వాటిని పరిష్కరించడం కోసం వార్డు కార్యాలయం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. వార్డు ప్రజలకు ఈ కార్యాలయం ద్వారా మరింత అందుబాటులో వుండి, వారి సమస్యలకు కృషి చేస్తామని అన్నారు. వార్డు కార్యాలయం ఏర్పాటు చేసినందుకు మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అభినందించినందుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, వైస్ చైర్మెన్ కనకరాజు, పాల సాయిరాం, ముదిగొండ శ్రీనివాస్, గోరె మియా, మజ్జు, జాకిర్, పాషా, మన్సూర్, సమీర్, కలీం, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.


## గజ్వేల్‌లో బోనాల సంబురాలు



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఆదివారం ఆషాడ మాసం సందర్భంగా బోనాల సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక మహంకాళి అమ్మ వారి దేవస్థానం వద్ద మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సంబరాలు నిర్వహించారు. గజ్వేల్ పట్టణంలో పలు వార్డుల చెందిన కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో బోనాల సంబరాలు నిర్వహించారు. ఆషాడ మాసం తొలి వారంలోని బోనాల సంబరంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాన్ని ఊడిపడేలా ప్రతి ఇంటి ముందు పచ్చని పందిరీలు వేసి బోనాలను చేసి అమ్మవారి దగ్గరికి మహిళలు నూతన వస్త్రాలు ధరించి తీసుకపోయారు. చిన్న పెద్ద లేకుండా గజ్వేల్ పట్టణంలో నలుమూలల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మరో మూడు వారాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మెన్ శ్రీధర్ రావు తెలిపారు.

## టిప్పర్ ఢీకొని వృద్ధుడు మృతి



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడిని టిప్పర్ ఢీకొట్టడంతో వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఆదివారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అక్కన్నపేట మండలం కన్నారం గ్రామానికి చెందిన ముడీకి ఐలయ్య (72 )మృతి చెందాడు. పోతారం గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వెళ్లేందుకు ఐలయ్య ఆటోలో వెళ్లాడు. గ్రామంలో ఆటో దిగి నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నా క్రమంలో అదే గ్రామంలో డబుల్ రోడ్డు పనుల కోసం నడుస్తున్న మట్టి టిప్పర్ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన ఐలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వృద్ధుడు మృతి చెందిన సంఘటన తీరుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురికి తరలించారు.

# వర్షాల కోసం రైతుల ఎదురుచూపులు

- వర్షాలు లేక ఎండుతున్న పంటలు
- బోరు బావుల వద్ద అంతంత మాత్రమే వరి సాగు
- ఇప్పటివరకు అందని రైతు భరోసా





నవతెలంగాణ-నర్సాపూర్

వర్షాల కోసం రైతన్నలు ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. ఆకాశంలో మేఘాలు నల్లబడినప్పుడల్లా రైతులు ఈరోజు వర్షం పడుతుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో వర్షాలు మాత్రం చిరుజల్లులతోనే సరిపెడుతుంది తప్ప ఇప్పటివరకు పెద్దగా వర్షాలు పడలేదని రైతులు అంటున్నారు. గత ఎడాది ఈ సమయం వరకు వర్షాలు పడి బోరు బావుల వద్ద రైతులు వరి నాట్లు సాగు చేశారు. ప్రస్తుతం ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటివరకు వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో రైతులు బోరు బావుల వద్ద మాత్రమే అక్కడక్కడ వరి నాట్లు వేశారు. వేసిన నాట్లు సైతం వర్షాలు పడక బోరు నీరు సక్రమంగా పారక ఎండిపోతున్నాయని అంటున్నారు. మరికొంతమంది రైతులు వరి నాటు సాగు చేయడం కోసం దుక్కులు దున్నుతున్నప్పటికీ పొలంలో నీరు నిల్వకపోవడంతో వరి నాట్లు సాగు చేయడం కష్టంగా మారుతుందన్నారు. వర్షం ఎప్పుడు పడుతుందోనని రైతులు ఆకాశం వైపు గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారు.

**రైతు భరోసా రాక ఇబ్బందులు**

ఒకవైపు వర్షాలు సక్రమంగా పడకపోవడంతో రైతులు ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతుంటే మరోవైపు ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా డబ్బులు వ్యవసాయ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచిపోతున్నప్పటికీ ఇప్పటివరకు రైతు భరోసా డబ్బులు అందించకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పంట పెట్టుబడుల కోసం రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు .ఇప్పటికైనా రైతు భరోసా డబ్బులు అందించాలని ప్రభుత్వాన్ని రైతుల కోరుతున్నారు.

## ఆదానికి ఇస్తే ఉద్యమిస్తాం

- అధ్యక్షులు మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

విద్యుత్ సంస్థలో భాగమైన సౌత్ సర్కిల్‌ని ఆదాని గ్రూప్‌కు కట్టబెట్టాలని చూస్తే సీఐటీయు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని, తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ గౌరవాధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి సబ్ స్టేషన్‌లో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మెదక్ డివిజన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క సర్కిల్ ఫీడర్ కంపెనీలను ప్రైవేటు సంస్థలకు ఇవ్వవద్దన్నారు. ఇప్పటికే సౌత్ సర్కిల్లో ఆదాని గ్రూప్‌లు సర్వేలు చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం బహిరంగంగా ఆ సంస్థకు కట్టబెడుతున్నట్లు ప్రకటించకుండా చాప కింద నీరులా వారితో ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో సర్కారు అనుమతి లేకుండా ఆదాని గ్రూప్ ఎలా సర్వే చేస్తుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఆదానికి మధ్య జరిగిన చీకటి ఒప్పందాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అలాంటి ఆలోచనలు చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయనే హెచ్చరించారు. సౌత్ సర్కిల్‌ను ఆదాని గ్రూపులకు ఇవ్వాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి రవీంద్ర ప్రసాద్, ఎం నరసింహులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, నాయకులు సురేష్, శీను, నాగరాజు, మల్లేశం, రాములు, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి





నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

మెదక్ జిల్లాలో నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెద్ద శంకరంపేటలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం మాట్లాడారు. నేరాల నియంత్రణకు తగిన సూచనలను, రహదారి ప్రమాదాలకు సంబంధించిన నియంత్రణ కోసం పోలీసులు వాహన తనిఖీలు చేయాలని సూచించారు. దొంగతనాలను నియంత్రించడం కోసం పోలీసులు రాత్రి సమయాల్లో పెట్రోలింగును నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ రాజేష్, అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీజీఎస్ ఐఐసీ చైర్మన్‌ను కలిసిన అమర సేనా రెడ్డి





నవతెలంగాణ-నిజాంపేట

టీజీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని, జహీరాబాద్ ఎంపీ. సురేష్, సెట్కారును నిజాంపేట ఆదివారం హైదరాబాదులోని వారి స్వగృహమున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపి. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అమరసేనారెడ్డి మాట్లాడుతూ టీజీఎస్ ఐఐసీ చైర్మన్గా నిర్మల జగ్గారెడ్డిని నియమించినందుకు ముఖ్య మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. జహీరాబాద్ పార్ల మెంటు సభ్యులుగా సురేష్ సెట్కార్ గెలవడం చాలా సంతోష కరంగా ఉందన్నారు. వారికి శాలువాకప్పి సన్మానించారు. వారు ఇరువురు భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునమన్నారు.

## నవోదయ ఫ్రీ కోచింగ్ ఎంట్రస్ ఎగ్జామ్స్

- డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గత 17 ఏండ్లుగా విద్యార్థుల కోసం నవోదయ ఫ్రీ కోచింగ్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ విశ్వతేజ కాలేజీలో నిర్వహిస్తున్నట్టు డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం విశ్వతేజ కాలేజీలో నవోదయ ఎంట్రస్ ఎగ్జామ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నవోదయ కోచింగ్ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్, సిద్దిపేట్, గజ్వేల్ లాంటి పట్టణంలో ఫ్రీ కోచింగ్ నవోదయ ఎంట్రెన్స్ నిర్వహించమన్నారు. గజ్వేల్ పట్టణంలో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించాలని ఉద్దేశంతో కోచింగ్ ప్రారంభిస్తున్నారు. నవోదయ సైనిక్ స్కూల్ అంటే తెలవని తల్లిదండ్రులు ఎంతో మంది ఉన్నారని, సీటు వస్తే వారు ఏ స్థాయిలో సెలెక్ట్ అవుతారన్నది తెలుసుకోవాలన్నారు. అందుకనే పేద విద్యార్థుల కోసం నూతనంగా బ్రాంచ్ స్థాపిస్తున్నామన్నారు. వందలాది మంది నవోదయ సైనిక్ స్కూల్లో సీటు సాధించారన్నారు. సంస్థ తమ శ్రీ చైతన్య, నవోదయ సైనిక్ స్కూల్ విద్యార్థులకు లాంగ్ టైం జూలై టు జనవరి 30వ తేదీ వరకు రెగ్యులర్ క్లాస్ నిర్వహిస్తామన్నారు. ఐదవ తరగతిలో అడుగుపెడుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నవోదయ స్కూల్లో బ్యాచ్ లో ప్రారంభమైనవన్నారు. మరిన్ని వివరాల కోసం శ్రీ చైతన్య నవోదయ సైనిక్ స్కూల్ కోచింగ్ సెంటర్ శ్రీ విశ్వతేజ జూనియర్ కళాశాల లోట్కోచింగ్ ఇస్తామన్నారు. మరిన్నివివరాలకు 8121750645, 8885250645, నెంబర్‌కు కాల్ చేసి సంప్రదించాలన్నారు.

## మధురలో శ్రీకృష్ణుని మందిర నిర్మాణం

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- జగన్నాథ రథోత్సవంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే హరీష్ రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

అయోధ్యలో రామమందిరం నిర్మించిన మాదిరి మథురలో శ్రీ కృష్ణుని మందిరం నిర్మించబోతున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో మొదటిసారి నిర్వహించిన శ్రీశ్రీ జగన్నాథ రథ యాత్ర మహోత్సవం కార్యక్రమము అత్యంత వైభవంగా నిర్వహించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీపిరితో రథం ముందు ఊడ్చారు. అనంతరం రథన్ని లాగారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పూరి జగన్నాథుని పూజించే ప్రతి భక్తుడి ఆకాంక్ష అయిన దేవాలయం గర్భ గుడిలో ఉన్న సంపదపై స్పష్టత ఇవ్వడానికి ఓరిస్సాలో బీజేపీ పార్టీకి చెందినవారు సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే నిధులు లెక్కించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ జగన్నాథుడు అంటే విష్ణువు స్వరూపం, యావత్ ప్రపంచానికి ప్రభువు అన్నారు. జగన్నాథుడి రథ యాత్ర సిద్ధిపేటలో జరుపుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సిద్దిపేట ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రసిద్ధి గాంచిందన్నారు. హనుమాన్ భక్తులను ప్రప్రథమంగా అమర్ నాథ్ లో అన్నదానం కార్యక్రమం సిద్దిపేట వారు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగన్నాథ రథ యాత్ర ప్రతిఏటా అద్భుతంగా నిర్వహించుకుందామన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రథ యాత్ర మహోత్సవము వెంకటేశ్వర మందిరం నుంచి పెద్ద ఎత్తున మొదలై గాంధీచౌక్ , సుభాష్ రోడ్, పాత బస్టాండ్, విక్టరీ టాకీస్ చౌరస్తా మీదుగా రథయాత్ర మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరే కృష్ణ సత్సంగం సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి విరాళం అందజేసిన

- తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఏర్పాటు చేయనున్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుంచి రూ.20 వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, చాకలి ప్రభుదాస్, అధ్యక్షుడు చాకలి నర్సింలు, ఉపాధ్యక్షులు చాకలి మురళి దాస్, కార్యదర్శి చాకలి మల్లేష్, చాకలి సాదుల్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







నవతెలంగాణ- కొమురవెల్లి

కొమురవెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 ఏడాదిలో పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.వృత్తి రీత్యా వివిధ ప్రాంతాలలో స్థిరపడి, ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పూర్వ విద్యార్థులు దాదాపు 25 ఏళ్ళ తర్వాత ఒకే చోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకొని ఒకరికి ఒకరు పంచుకున్నారు.వారికి విద్యబుద్ధులు నేర్పిన గురువులను పూలమాల వేసి శాలువాతో సత్కారించి జ్ఞపికను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, అతిధులుగా వచ్చిన ఉపాధ్యాయులు రమేష్, ఐలయ్య, అంజిరెడ్డి, నరహరి, కనుకయ్య, కొండల్ రెడ్డి, ఐలిరెడ్డి, వినోద్, నర్సయ్య తిరుపతి రెడ్డి లు హాజరు కాగ పూర్వ విద్యార్థులు ముత్యం విజయ్ కుమార్, నవీన్, కనుకయ్య, రవి, శేషు, రాములు, విద్యార్థినిలు పుష్పలత, మాధవి, కవిత, మంజుల,పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1994 - 1995 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గజ్వేల్ లోని ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో అట్టహాసంగా నిర్వహించారు. వారికి విద్యా బుద్ధులు నేర్పిన అధ్యాపకులు సత్యనారాయణ, బంగారు రెడ్డి, సత్యనారాయణ రెడ్డికి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. దాదాపు మూడు దశాబ్దాల క్రితం చదువుకున్న అందరూ ఒక చోట కలుసుకుని కష్టసుఖాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు భాగ్యరెడ్డి, అత్తెల్లి నవీన్ గుప్త, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మంతూర్ విష్ణు, కొండల్ రెడ్డి, మాట్లాడుతూ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ చిన్ననాటి మిత్రులం అందరం ఒక కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవటం సంతోషంగా ఉందని, చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ సంతోషంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవటం జరిగిందని అన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-1992 ఏడాదిలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాములపర్తి సమీపంలోని ఓ కళ్యాణ మంటపంలో ఆత్మీయంగా కలుసుకున్నారు. 32 ఏళ్ల తర్వాత అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు వారి వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి ఫోటోలు దిగారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో అప్పటి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు నరహరి రావు, విఠల్, ఆంజనేయులు, రామ్ రెడ్డి, ప్రభాకర్, మహబూబ్ అలీ ,పూర్వ విద్యార్థులు విద్యార్థులు శ్రీధర్ రెడ్డి, పద్మాకర్, గోవర్ధన్ రెడ్డి, అన్నపూర్ణ, నాగలక్ష్మి, విజయలక్ష్మి తో పాటు పూర్వ విద్యార్థులందరూ కుటుంబ సభ్యులతో తదితరులున్నారు.

## సీతారామ చంద్రులకు క్షీరాభిషేకం, పుష్పార్చన



నవతెలంగాణ-మర్కుక్

ఆశాడి ఉత్సవాల్లో శ్రీ సీతారామ చంద్రులకు ఆదివారం క్షీరాభిషేకం, పుష్పార్చన ఘనంగా నిర్వహిం చారు.పాంఙ దురంగ ఆశ్రమ నిర్వాహకులు నిర్వహించబోయే శతకోటి హరే రామ నామ జప యజ్ఞం లో భాగస్వాములు అవుతున్న 65 గ్రామాలకు చెందిన భగవత్ సేవా సమాజం శాఖలు వివిధ మార్గాల ద్వారా భగవందామ శోభాయాత్రల ద్వారా పాండురంగ ఆశ్రమానికి నామస్మరణతో భక్తజన సమ్మేళనంతో చేరుకున్నారు. చేర్యాల, జగదేవపూర్ హైదరాబాద్, పలు ప్రాంతాల నుంచి బైక్ ర్యాలీలలో, పాదయాత్ర ద్ పాండురంగ శ్రమానికి భగవత్ సేవా సమాజం శాఖలు కాషాయ జండాలతో హరే రామ నామస్మరణతో విచ్చేసి కొత్త సమ్మేళనంలో పాల్గొన్నారు. వందలాదిగా భక్తజనులు ఆశ్రమం చేరుకొని హరే రామ నామస్మరణలో తన్మయత్వంతో పాండురంగని ముందు నృత్యం చేసిన సంఘటనలు అలరించాయి .అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .కార్యక్రమం లోఆశ్రమ నిర్వాహకులు అప్పాల సత్యనారాయణ శర్మ ,అప్పాల విఠల శర్మ ,అప్పాల రసరాజ శర్మ ,అప్పాల మాధవ శర్మ, రాధపతి శర్మ శివ కుమార్ శర్మ, బావానంద శర్మ, శ్రీధర్ శర్మ, భక్తులు తదితరులున్నారు.

నవతెలంగాణ
176
సిద్దిపేట
సోమవారం | 15 జులై 2024 | www.navatelangana.com

## రుణమాఫీ అమలుకు కేసీఆర్ అడ్డు



- కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్

నవతెలంగాణ -గజ్వేల్

గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన తప్పిదాల వల్ల ఇప్పుడు రుణమాఫీ అమల్లో కష్టాలు వస్తున్నాయని దీనికి కేసీఆర్ కారణమని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం హాయంలో గుట్టలకు, రియల్ ప్లాట్లకు రైతుబంధువు, రైతు బీమా, రైతు భరోసా, తదితర పథకాలను అందించిన ప్రభుత్వం వాటన్నిటిని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరం పెడుతున్నందున కేసీఆర్ కుటుంబం నోరు పారేసుకుంటుందన్నారు. రైతులకు ఐదు ఎకరాలు ఉంటే లేదా పది ఎకరాలు ఉంటే రుణమాఫీ ఇస్తానని ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లో ఆదాయం ఏడాదికి పది కోట్లున్న వారి కూడా అన్ని పథకాలను అందించడంతో ఇప్పుడు కాంగ్రెస్ బడ్జెట్ సమకూర్చం అంటే తలకు మించిన భారంగా మారిందన్నారు. కౌలు రైతులను, పంట సాగు చేస్తున్న రైతులకే రుణమాఫీ రైతు బీమా, రైతు బంధువు, రైతు భరోసా ఇవ్వాలని మహేష్ విజ్ఞప్తి చేశారు.

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సిద్దిపేట జిల్లా నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జిల్లా గౌరవ అధ్యక్షులు భాస్కర్ తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్గా తేలు ఇస్తారు, జిల్లా అధ్యక్షులుగా ఎండి సాజీద్, ఉపాధ్యక్షులుగా సాయిలు, యాదగిరి, లక్ష్మీనరసయ్య, సత్తయ్య, జిల్లా కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శిలుగా లక్ష్మీ, కైలాసం, బాపూరావు, కోశాధికారిగా వెంకటేశ్వర్లు ,కమిటీ సభ్యులుగా లింగం, నరేష్, కే లింగం, కిష్టయ్య, బాలరాజులను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ పలు తీర్మానాలను చేసినట్టు నూతన అధ్యక్ష ,కార్యదర్శులు తెలిపారు.

## డీఎస్పీ సభను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ- మిరుదొడ్డి



జులై 22వ తేదీన జరిగే ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా మొదటి (ప్లీనరీ) మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు అన్నారు .ఆదివారం మహాసభ కరపత్రాన్ని మిరుదొడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డ మీద ఉన్న 93 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, అగ్రకుల పేదల, తరఫున ధర్మ సమాజ్ పార్టీ రాజకీయ యుద్ధం చేస్తుందన్నారు. మూడు అగ్రకుల పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఆయా పార్టీలో ఉన్న బీసీ ఎస్టీలను జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకే పరిమితం చేస్తూ ఎమ్మెల్యే, ఎంపీ మెజార్టీ స్థానాలలో అగ్రకులాలకు పూర్తి చేసి విజయం సాధిస్తూ ముఖ్యమంత్రి రాష్ట్ర పాలన మొత్తం వారి చెప్పు చేతుల్లో పెట్టుకుంటున్నారని అన్నారు. పేదలందరినీ ఏకం చేయడానికి ధర్మ సమాజ్ పార్టీలి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, మండల అధ్యక్షులు దీపక్ రాజ్, మండల నాయకులు కుమార్. తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి దయతో గజ్వేల్ అభివృద్ధి

- డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి

నవతెలంగాణ -గజ్వేల్



అమ్మవారి దయతో గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని మహంకాళి అమ్మ బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మీడియాతో నర్సారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కృషితో గజ్వేల్ రానున్న కాలంలో మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. 2019లో అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో ధూప దీప కార్యక్రమాన్ని ప్రవేశపెట్టే పల్లెల్లో ఉండే గ్రామీణ దేవతల పూజారులకు గౌరవప్రద వేతనం అందించినట్టు గుర్తు చేశారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సైతం గ్రామీణ దేవాలయాలకు ప్రాధాన్యతిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, నాయకులు నరేందర్ రెడ్డి, ఉమేష్ యాదవ్, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మెరుపుల సరస్వతి సేవలు చిరస్మరణీయం

- సిద్దిపేట మొట్టమొదటి ఎంపీపీ మెరుపుల సరస్వతి
- విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

నవతెలంగాణ -సిద్ధిపేటరూరల్



మెరుపుల సరస్వతి సేవలు చిరస్మరణీయంగా గుర్తుంటాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ మెరుపుల సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేటకు మొట్టమొదటి ఎంపీపీ మెరుపుల సరస్వతి అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్తో పాదయాత్ర చేస్తూ ప్రజలను ఏకతాటికి తీసుకొచ్చి ఉద్యమంలో పాల్గొన్నారు అని గుర్తు చేశారు. ఆనాటి ప్రభుత్వాలు ఎన్నో ప్రలోభాలు, ఒత్తిళ్లు తెచ్చినా లొంగకుండా సరస్వతి నారా గౌడ్ పనిచేశారు. వారి కృషిని మర్చిపోలేం అక్కపై ఉన్న ప్రేమను, గౌరవాన్ని నేను మాటల్లో చెప్పలేను. ఊరికి వెళ్తే చాయ్ తాగకుండా పోనిచ్చేవారు కాదు. రోడ్లు ఎప్పుడు వేస్తారని నిలదిసేవారు.అక్కగారి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.ఆమె మనస్సుకు ప్రశాంతత చేకూర్చాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీదేవి రామచంద్రరావు, మాజీ సర్పంచ్ రఘోతం రెడ్డి, ఉప సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి నాయకులు లక్కర్స్ ప్రభాకర్ వర్మ, మోహన్ రెడ్డి, వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దోమల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- 38వ వార్డు కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం

నవ తెలంగాణ - సిద్దిపేట



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని 38వ వార్డ్ కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం వార్డు ప్రజలకు సూచించారు. ఆదివారం వార్డులో ఇంటింటికీ తిరుగుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి గుంతలో, కుళాయిలో నిలువ ఉంచిన నీళ్లలో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ను చల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మురికి చెత్తను మురుగు కాలువలో వేయవద్దని, మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనానికి మాత్రమే అందించాలని కోరారు. మురికి కాలువలో చెత్తను వేస్తే మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగి తద్వారా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్ ఇతర వ్యాధులు సంక్రమిస్తాయని అన్నారు. నీటి నిలువ ఉండకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాముని ప్రభాకర్, సంతోష్, వార్డ్ ఇంచార్జ్ కర్ణకర్, ఆర్పీలు మంజుల ,మానస, జవాన్ శేఖర్, నర్సింలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీకి ఘన సన్మానం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల తాజా మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ను చేర్యాల ప్రాంత ముదిరాజ్ యువనాయకులు ఆదివారం చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని ఆయన నివాసంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కరుణాకర్ ఆధ్వర్యంలో చేర్యాల మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతల మల్లేశం, చింతల సిద్ధిరాజు, కోడెల సందీప్, న్యాయవాది పొన్నం సురేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ సమ్మేళనం

నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్



సిద్దిపేట పట్టణంలోని ప్రతిభ జూనియర్ కాలేజ్ లోని 1999-2001 ఎంపీసీ గ్రూప్ బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం చేశారు. దాదాపు 23 ఏండ్ల వసంతోత్సవమ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ అపూర్వ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, కళాశాలలో బోధించిన లెక్చరులు సూర్యప్రకాష్, బాలకృష్ణ, రామకృష్ణ, శ్రీనివాస రావు, ఉదయ్, మహేష్, హాశంలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, నర్సింహా చారి, హన్మంత రెడ్డి, జహీరుద్దీన్, జయవర్ధన్, సాయిబాబా, చంద్రకాంత్, గీత, భవాని, భాగ్య పాల్గొన్నారు.

# భూములను అప్పగించకుంటే ఇంటిని ముట్టడిస్తాం

- చేర్యాల ప్రాంత సీపీఐ(ఎం)ముఖ్య నాయకులు

నవతెలంగాణ - చేర్యాల

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆక్రమించిన భూదాన్, సీలింగ్, వెంచర్ భూములను ప్రభుత్వానికి, ప్రజలకు, మున్సిపాలిటీకి వెంటనే అప్పగించాలని లేనిపక్షంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేసి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, రాంసాగర్ తాజా మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, మత్స్య కార్మిక సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ తేలు ఇస్తారి అన్నారు. చేర్యాల ప్రాంత సీపీఐ(ఎం)ముఖ్య కార్యకర్తల సమావేశం బండకింది అరుణ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం చేర్యాల మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ భూ కబ్జాలు చేస్తూ అధికారులను లోబర్చుకొని రికార్డులు మార్చుకొని భూములను అనుభవిస్తున్న కొమ్మూరి ఎంగిలి మెతుకులకు కక్కుర్తి పడి వాస్తవాలను తెలుసుకోకుండా సీపీఐ(ఎం)ను, నాయకులను విమర్శించే అర్హత తమ స్వార్థం కోసం రకరకాల పార్టీలు మారే సనాది భాస్కర్, చెరుకు రమణారెడ్డిలకు లేదని విమర్శించారు.చేర్యాల ప్రాంతంలో తమ పార్టీ అలుపెరుగని ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి సీలింగ్, భూదాన్ భూములు, వెంచర్ భూములను ప్రభుత్వ చట్టాలను తుంగలో తొక్కి రెవెన్యూ, సబ్ రిజిస్టర్ అధికారులను లోబర్చుకొని తన ధన, అధికార బలంతో సుమారు 30 ఎకరాల 21గుంటల భూమిని ప్రభుత్వానికి, ప్రజలకు చెందాల్సిన ఈ భూములను ఆక్రమించి అనుభవిస్తున్నాడని, ఈ భూములను వెంటనే ప్రభుత్వానికి, ప్రజలకు అప్పగించాలని సీపీఐ(ఎం), ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, తెలుగుదేశం, టీఎంఆర్పీఎస్ సంయుక్తంగా చేస్తున్న పోరాటాలను ప్రజలు ప్రశంసిస్తుంటే కొంతమంది కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎంగిలి మెతుకులకు అలవాటు పడ్డ వ్యక్తులు, తమ ఉనికి కోసం పార్టీలను మార్చే వ్యక్తులు సీపీఐ(ఎం) పార్టీ పోరాటాలను, నాయకులను విమర్శించడం సూర్యుని పైన ఉమ్మి వేయడం లాంటిదన్నారు. ఈ విమర్శలు మానుకొని ఇప్పటికైనా ఈ భూముల రికార్డులను తెలుసుకొని మాట్లాడాలన్నారు. విమర్శించడమే పనిగట్టుకుంటే ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల పట్టణంలోని 984, 985, 987 సర్వే నంబర్లలో వెంచర్ చేసి వెంచర్ నిబంధనలను గాలికి వదిలేసి వెంచర్లో నివసిస్తున్న ప్రజల అవసరార్థం బడి, ఆట స్థలం, పబ్లిక్ పార్క్ లేకుండా, వెంచరు చేసిన భూమిలో పది శాతం భూమిని మున్సిపాలిటీ కి అప్పగించకుండా రెండు ఎకరాల భూమిని తన వద్దే ఉంచుకొని ఇతరులకు అమ్మాలని చూస్తున్నాడని, ఈ భూమిని వెంటనే మున్సిపాలిటీకి అప్పగించాలని, చేర్యాల శివారు వావిళ్ళ వంపులో 1030 సర్వే నంబర్లో ఏడెకరాల ఒక గుంట భూదాన్ భూమిని రెవెన్యూ అధికారులను, సబ్ రిజిస్టార్ ను లోబర్చుకొని రిజిస్ట్రేషన్



చేయించుకుని ఆ భూములను అనుభవిస్తున్నాడని తెలిపారు. వందలాది ఎకరాల భూములు గల కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ప్రభుత్వ భూదాన్ భూమిని పట్టా చేసుకొని ఎలా అనుభవిస్తున్నాడో సీపీఐ(ఎం) ను విమర్శించే వారు ముందు తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైనా ఆక్రమించి అనుభవిస్తున్న భూములను ప్రభుత్వానికి, ప్రజలకు అప్పగించాలని లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి ప్రతాప్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదల చేత ఈ భూములలో జెండాలు పాతించి గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, ఎర్ర బోసు అశోక్, దాసరి చక్రపాణి, పాల్గొన్నారు.

## కేసీఆర్ హయాంలో నిండు కుండలా కూడవెల్లి వాగు

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రాజెక్టులలో పుష్కలంగా నీళ్లు ఉండేవని, కూడవెల్లి వాగు నిండు కుండలా ప్రవహించేదని,ప్రాజెక్టుల నుంచి నీళ్ళు విడుదల చేసి కరువు నుంచి రైతులను కాపాడాలని దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి, గ్రామ ప్రజలకు వాటర్ క్యాన్లు, చెత్త బుట్టలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వొచ్చిన రేవంత్ సర్కార్ ప్రజలకు మోసం చేసిందని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రామయంపేట, దుబ్బాక ప్రధాన కాలువల ద్వారా చెరువు, కుంటలు నిండు కుండల ఉండేవన్నారు. కేసీఆర్ మీద కక్ష కట్టి కాళేశ్వరం ప్రాజెక్టు పేరున దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టులో సమస్య వస్తే కాఫర్ వాల్ ఏర్పాటు చేసి నీటిని పైకి తరలించాలన్నారు. ఈ ఏడాది వర్షాభావం పరిస్థితులు ఏర్పడుతున్నాయని, నార్లు ముదిరి పోతున్నా రైతులు నాట్లు వేసే పరిస్థితులు లేవన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కూడ వెల్లి వాగుతో పాటు దుబ్బాక, రామయంపేట ప్రధాన కాలువల ద్వారా నియోజకవర్గంలోని వాగు వంకలు, చెరువు కుంటలను నింపాలన్నారు. కేసీఆర్ రైతుబంధు ద్వారా ఎకరాకు



ఏడాదికి రూ. 10 వేలు ఇస్తే, రైతు భరోసా ద్వారా రూ. 15 వేలు ఇస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రైతు లకు పెట్టుబడి సహాయం ఇంతవరకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, విద్య, ఆరోగ్య వ్యవస్థలు అగమై పోయాయన్నారు. నాడు రేవంత్ రెడ్డి సర్కారు కోసం పనిచేసిన నిరుద్యోగులు నేడు నిజం తెలుసుకొని పోరాటం చేస్తున్నారన్నారని చెప్పారు. వర్షాకాలంలో కలుషిత నీటి ద్వారా జబ్బుల బారిన పడే అవకాశం ఉందని, సురక్షిత తాగునీరు సేవించాలని గ్రామ ప్రజలకు సూచించారు. అనంతరం ఇటీవల పిడుగుపాటుకు గురై మరణించిన కడారి శ్రీశైలం కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, ఏఎస్ఐ రాంరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిలువేరి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి కేసీఆర్ పెద్దపీట

- ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ -గజ్వేల్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి గత ప్రభుత్వంలో కేసీఆర్ పెద్దపీట వేశారని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో మహంకాళి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఆయన బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. గత ప్రభుత్వంలో అన్ని దేవాలయాలకు కేసీఆర్ నిధులు కేటాయించినట్టు గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణ, రాష్ట్రస్థాయి దేవాలయాలకు నిధులు కేటాయించి గుర్తింపు తెచ్చిన ఘనత కేసీఆర్కు దక్కిందన్నారు. అంతేకాకుండా ఆషాడ మాసంలో మన సంస్కృతిని పెంచుకుంటూ బతుకమ్మ పండుగ వరకు అనేక కార్యక్రమాలు చేయబడుతున్నమన్నారు. మహంకాళి అమ్మ దయాదాక్షం వల్ల మంచి వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని అన్నారు. బోనాల ఉత్సవం మహిళల్లో ముఖ్యంగా ఆనందానికి పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, ఆలయ చైర్మెన్ శ్రీధర్ రావు, కౌన్సిల్ సభ్యులు గుంటుకు శిరీష రాజు, చందన రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు కొరకు కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు

- లింగాల వెంకట్

నవతెలంగాణ-తొగుట



నాకు అవార్డు రావడానికి కృషి చేసిన మాదిగ దండోరా నాయకులకు కృతజ్ఞతలని బొంబాయి లింగాల వెంకట్ అన్నారు. మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ విగ్రహం ముందు అవార్డు, సన్మానం కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న, గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకత్వంలో నాటి నుంచి నేటి వరకు మాదిగల చైతన్యం కోసం, హక్కుల సాధన కోసం, ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఉమ్మడి మెదక్ జిల్లా దండోరా పోరాటంలో, క్రియా శీల పాత్ర పోషిం చామని అన్నారు. ఈనెల 7వ తేదీన దండోరా 30 ఏండ్ల రజితోత్సవ సందర్భంగా మాదిగ ఉద్యమ వీరుని అవార్డు ప్రధానం చేశారని పేర్కొ న్నారు.1996 నుంచి తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణ, గ్రామ కమిటీలను నిర్మాణం చేస్తూ, అగ్ర కులాల వేత నుంచి అంటరాని తనానికై వ్యతిరేకంగా కుల వివక్షత వ్యతిరేకంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ప్రతిష్ట చేయడంలో క్రియాశీల పాత్ర ఉందిని రాష్ట్ర నాయకులు గుర్తించి నాకు ఉద్యమ అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఇందుకు నాకు అవార్డు ప్రధానం చేసిన రాష్ట్ర అధ్యక్షులు పాపన్న, గుర్రాల శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్య క్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మాదిగ రాష్ట్ర కార్యదర్శి సిద్దిని రాజ మల్లయ్య, జిల్లా అధ్యక్షుడు లింగాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి బోడా ప్రశాంత్, జిల్లా అధికార ప్రతినిధి లింగాల స్వామి, తొగుట మండల అధ్యక్షుడు రాంపురం రమేష్, జిల్లా కార్య దర్శి కాసర్ల నర్సింలు, మాదిగ విద్యార్థి విభాగం అధ్యక్షుడు లింగాల మహేష్, సీనియర్ నాయకులు కాసర్ల రాజు, ఆకారం రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్లో పంటలు బాగా పండాలి

- . బండారు శ్రీకాంత్ రావు



నవతెలంగాణ గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం లో అమ్మవారి దయతో పంటలు బాగా పండాలని పీసీసీ అధికార ప్రతినిధులు బండారు శ్రీకాంత్ రావు, నాయిని యాదగిరి అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో మహంకాళి అమ్మ బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని అనంతరం మీడియాతో మాట్లాడారు. గజ్వేల్ ప్రాంతంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో రైతులు సుఖసంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండాలని వర్షాలు కురవాలని కోరుకున్నట్లు వారు చెప్పారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అమ్మవారి బోనాల ఉత్సవాల జరుగుతున్నాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా దేవాదాయ శాఖ నుంచి తగిన నిధులు తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతంలో ఉన్న దేవాలయాలకు మరమతులు చేస్తామని వారు చెప్పారు. దేవాలయ చైర్మెన్ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, భాను ప్రకాష్ రావు, గోపాల్ రావు, శ్రీనివాస్ గుప్తా, బాబా, నాయిని తిరుపతి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగలు

నవ తెలంగాణ - సిద్దిపేట



సిద్దిపేట పట్టణంలో శంకర్ నగర్, వాసవి నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైసమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా ఆదివారం నిర్వహించారు. బోనాలను అందంగా అలంకరించి, ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి బోనం సమర్పించి, అమ్మవారికి మొక్కులు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి నగర్ అసోసియేషన్ సభ్యులు చెందిరెడ్డి అంజిరెడ్డి, గుడ్ల యాదగిరి, శేఖర్ రెడ్డి, రామకృష్ణ, సుధాకర్ రెడ్డి, పరశురాములు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవత పోచమ్మ ఆలయం వద్ద ప్రజలు అయురారోగ్యాలతో జీవనం సాగిస్తూ, రైతులు సాగుచేసిన పంటలతో ఆశించిన దిగుబడులను సాదించి పురోగతి సాధించాలని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసినట్టు యాదవ సంఘ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## మర్కుక్ లో కనువిప్పు కళాజాత



నవతెలంగాణ-మర్కుక్

గ్రామాలలో గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అమ్మతే చట్టపరమైన చర్యలు తప్పవని మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో సిద్దిపేట పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో కనువిప్పు కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని , ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకొని పరిష్కరించుకోవాలన్నారు.ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు తమవిధిగా హెల్మెట్ ధరించాలన్నారు.గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని, నగదు పారితోషికం ఇస్తామన్నారు. వాట్స్అప్లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్సీఆర్పీ పోర్టల్ లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు డయల్ 100 కాల్ చేయండని, తదితర అంశాల పై ఎల్ఈడి స్క్రీన్ వీడియో , ఆడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చగారి భాస్కర్, పోలీసు కళాబృందం సభ్యులు బాలనర్సు, రాజు, రవీందర్, తిరుమల్, ప్రజా ప్రతినిధులు, పోలీసులు యాదగిరి, గ్రామస్తులు, తదితరులున్నారు

## మహంకాళమ్మ కరుణించు

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవ తెలంగాణ - మిరుదొడ్డి



మహంకాళమ్మా కరుణించాలని, వర్షాలు కురిపించి కరువు నుంచి రైతులను కాపాడాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వేడుకున్నారు.మిరుదొడ్డిలో జరిగిన మహంకాళి బోనాల పండుగలో ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం, రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు..ఈసారి సకాలంలో వర్షాలు లేక వరి నాట్లు ఆగిపోయాయని, దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అమ్మవారి దయతో వరుణ దేవుడు కరుణించాలని వర్షాలు కురియాలని కోరారు. వర్షాల కోసం ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారన్నారు.కేసీఆర్ హయాంలో ప్రకృతి సహకరించిందని, సకాలంలో వర్షాలు కురియడంతో పాటు ప్రాజెక్టుల నుంచి నీటిని వాగులకు, చెరువు కుంటలకు విడుదల చేయడంతో మేలయిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మురుదొడ్డి మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, వల్లలా సత్యనారాయణ, సూకురి లింగం, స్వామి, తోకల నగేష్, సంజీవరెడ్డి, స్వామి పాటు రెడ్డి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన మహంకాళి అమ్మ బోనాల సంబరాల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, కౌన్సిల్ సభ్యులు బాలమణి శ్రీనివాస్ రెడ్డి, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, నాయకులు నేతి చిన్న సంతోష్ తదితరులు పాల్గొన్నారు.